www.prajavinikidi.com RNI.No :TELTEL/2023/85745

# ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న

ప్రజా వినికిడి

తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు

జర్నలిజంపై ఆసక్తి కలిగిన విలేఖరులు కావలెను


ఆసక్తి గలవారు సంప్రదించండి

8978701613,7013016545

సంపుటి - 3 సంచిక -66 గురువారం 5 జూన్ 2025 ఎడిటర్ : మారేపల్లి అశోక్ పేజీలు -8 వెల - 3/-

Published From Hyderabad : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Districts

## పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు



: తేదీలు ఖరారు చేసిన కేంద్రం

పార్లమెంట్ వర్షాకాల సమావేశాల తేదీలు ఖరారు

జులై 21 నుంచి ఆగస్టు 12 వరకు సమావేశాలు

పహల్గామ్ దాడి, ఆపరేషన్ సింధూర్‌పై చర్చకు విపక్షాల డిమాండ్

ప్రత్యేక భేటీకి ప్రధానికి విపక్ష ఎంపీల లేఖ

**జూన్ 4 ప్రజావినికిడి:**
కీలక బిల్లులు, జాతీయ భద్రత అంశాలపై చర్చకు అవకాశం కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్ వర్షాకాల సమావేశాల తేదీలను ఖరారు చేసింది. జులై 21 నుంచి ఆగస్టు 12వ తేదీ వరకు ఈ సమావేశాలు జరుగుతాయని పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరెణ్ రిజిజు బుధవారం ప్రకటించారు. మొత్తం 23 రోజుల పాటు సాగే ఈ సమావేశాల్లో పలు కీలక బిల్లులను ప్రవేశపెట్టడంతో పాటు,

మిగతా 2లో



# విజయోత్సవంలో విషాదం

- ఐపీఎల్ విజేత ఆర్‌సీబీ అభినందన సభలో ఘటన
- విషాదాన్ని ఊహించలేదు : కర్నాటక సీఎం సిద్ధరామయ్య
- ప్రధాని మోదీ, ప్రతిపక్ష నేత రాహుల్ సహా పలువురి విచారం
- స్టేడియం కెపాసిటీ 30వేలు, వచ్చింది రెండు లక్షల మందికి పైనే
- ఘటనపై మెజిస్ట్రీరియల్ విచారణకు ఆదేశం
- మృతుల కుటుంబాలకు రూ.10లక్షల ఎక్స్‌గ్రేషియా

### బెంగళూరులో చిన్నస్వామి స్టేడియం వద్ద తొక్కిసలాట

# 11మంది మృతి..

# 47మందికి గాయాలు



బెంగళూరు **జూన్ 4 ప్రజావినికిడి:**
విజయోత్సవ సభ కాస్తా విషాదంగా మారింది. 18 ఏండ్ల సుదీర్ఘ నిరీక్షణకు తెరదించుతూ మంగళవారం జరిగిన ఐపీఎల్ ఫైనల్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (ఆర్‌సీబీ) విజయం సాధించిన నేపథ్యంలో ఆ బృందాన్ని సన్మానించడానికి కర్నాటకలోని బెంగళూరు చిన్నస్వామి స్టేడియంలో కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఆ సన్మాన కార్యక్రమానికి వచ్చే తమ అభిమాన ఆటగాళ్లను చూసేందుకు వేలాదిగా అభిమానులు, ప్రజలు స్టేడియానికి పోటెత్తారు. స్టేడియం గేట్లు తెరవగానే ఒక్కసారిగా లోపలికి వెళ్లడానికి ప్రయత్నించారు. దీంతో తోపులాట మొదలైంది. జనాన్ని అదుపు చేయడానికి పోలీసులు లాఠీచార్జి కూడా చేయాల్సిన పరిస్థితి తలెత్తింది. ఇది తొక్కిసలాటకు దారి తీసింది. ఈ విషాద ఘటనలో ఆరేండ్ల బాలికతో సహా 11మంది మృతి చెందగా, 47మంది గాయపడ్డారని అధికారులు చెప్పారు.

మిగతా 2లో

## జగన్ రాక్షస పాలనపై సమర శంఖంలా 'యువగళం'..

డిప్యూటీ సీఎం పవన్ ప్రశంస

రాష్ట్ర రాజకీయాలను మలుపుతిప్పిన 'యువగళం' పాదయాత్ర

ఈ పాదయాత్రపై రూపొందించిన పుస్తకాన్ని పవన్, ఇతర మంత్రులకు అందజేసిన లోకేశ్

యువగళం పుస్తకంపై డిప్యూటీ సీఎం ప్రశంసల జల్లు



2లో



# రాజోలిలో ఇథనాల్ చిచ్చు

- రాజోలిలో ఇథనాల్ పరిశ్రమ ఏర్పాటుపై రైతుల తీవ్ర ఆగ్రహం
- పెద్ద ధన్వాడ వద్ద ఉద్రిక్తత, భారీగా పోలీసుల మోహరింపు
- ఫ్యాక్టరీ నిర్మాణానికి కంపెనీ యత్నం, రైతుల అడ్డుపాటు
- నిర్మాణ స్థలంలో టెంట్లు పీకేసి, సామగ్రి ధ్వంసం చేసిన ఆందోళనకారులు
- పనిచేయడానికి వచ్చిన కూలీలను రాళ్లతో తరిమికొట్టిన రైతులు
- పరిస్థితిని అదుపులోకి తెచ్చేందుకు పోలీసుల యత్నం

2లో

### ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి

# సర్కార్ సానుకూలం



ఉద్యోగ సంఘాల నేతలతో జరిగిన సమావేశంలో స్పష్టంచేసిన సబ్ కమిటీ

ఉద్యోగుల మస్యలపైత్రీమెన్ కమిటీ ఇచ్చిననివేదికను అధ్యయనం

: డిప్యూటీసీఎంభట్టి స్పష్టీకరణ

హైదరాబాద్ : **జూన్ 4 ప్రజావినికిడి:**ఉద్యోగుల సమస్యలపై గురువారం కేబినెట్ సమావేశంలో చర్చిస్తామని, దీనిపై ఏర్పాటు చేసిన అధికారుల త్రీ మెన్ కమిటీ, ఆర్థిక శాఖ, ఇతర అధికారులతో చర్చించి కేబినెట్‌కు నివేదించి పరిష్కారం కనుగొంటామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఉద్యోగ సంఘాల నేతలకు వివరించారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారం

మిగతా 2లో

# రెండు దశల్లో జనగణన

జనగణనతోపాటే కులగణన కేంద్రం ప్రకటన

2026 అక్టోబర్‌లో మంచు కురిసే ప్రాంతాల్లో గణన

2027లో దేశంలోని ఇతర ప్రాంతాల్లో నిర్వహణ

16ఏళ్ల తరువాత తొలిసారిగా జరుగుతున్న జనగణన

1881 తరువాత కులగణన చేపట్టడం ఇదే తొలిసారి




5లో.



# అది కాంగ్రెస్ కమిషన్

## దురుద్దేశంతోనేనోటీసులు

బనకచర్లను రేవంత్‌రెడ్డిఎందుకు అడ్డుకోవడం లేదు?

8మందిబిజెపి ఎంపిలున్నా.. రాష్ట్రానికిఎనిమిది రూపాయలు రాలేదు

ఇందిరాపార్కు వద్ద నిర్వహించిన ధర్నాలో బిఆర్ఎస్ ఎంఎల్‌సి కవిత

2లో.

## ఎర్రగడ్డ ఘటనపై సర్కార్ సీరియస్



హైదరాబాద్ : **జూన్ 4 ప్రజావినికిడి:**
ఎర్రగడ్డలో ని మానసిక ఆరోగ్య కేంద్రంలో కలుషితాహా రం ఘటనపై రాష్ట్ర ప్రభుత్వం సీరియస్ అ యింది. ఆసుపత్రిలో ఆహార పదార్థాల సరఫ రా కాంట్రాక్టర్ జైపాల్‌రెడ్డిని తొలగిస్తూ ఆసుపత్రి సూపరింటెండెంట్ ఆదేశాలు జారీ చేశా రు. ఘటనపై ఆగ్ర హం వ్యక్తం చేసిన ప్రభు త్వం ఆర్ఎంవో డాక్టర్ పద్మజను సస్పెండ్ చే సింది.

మిగతా 2లో

# విజయోత్సవంలో విషాదం

(మొదటి పేజీ తరువాయి)

కాగా, మృతుల సంఖ్య పెరిగే అవకాశముందని భయపడుతున్నారు. తొక్కిసలాట జరిగిన ప్రాంతం వద్ద హృదయ విదారక దృశ్యాలు కనిపిస్తున్నాయి. చెప్పులు చెల్లాచెదురుగా పడివున్నాయి. తొలుత విధానసౌధలో కర్నాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, డిప్యూటీ సీఎం డి.కె.శివకుమార్‌లు క్రీడాకారుల బృందాన్ని సన్మానించారు. అక్కడి నుంచి వారు స్టేడియానికి రావాల్సి ఉంది. ఈలోగానే ఈ విషాదం సంభవించింది. తొక్కిసలాట కారణంగా క్రీడాకారుల సన్మాన కార్యక్రమాన్ని తాత్కాలికంగా నిలిపివేశారు. స్టేడియంవైపు వెళ్ళే మెట్రోలు, ఇతర వాహనాలను కూడా ఆపేశారు.

ఈ విషాదాన్ని ఊహించలేదు : సీఎం సిద్ధరామయ్య

**రూ.10లక్షల ఎక్స్‌గ్రేషియా**

ఇంతటి విజయోత్సవ సమయంలో ఇలాంటి విషాదాన్ని అస్సలు ఊహించలేదని సిద్ధరామయ్య వ్యాఖ్యానించారు. విధానసౌధ వెలుపల ఆయన మీడియాతో మాట్లాడారు. ప్రభుత్వ అంచనాలకు మించి జనాలు స్టేడియానికి పోటెత్తారని అన్నారు. విధానసౌధకు వెలుపల దాదాపు లక్ష మంది ఆర్‌సీబీ ఫ్యాన్స్ గుమిగూడారని తెలిపారు. కానీ అక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలూ జరగలేదన్నారు. "చిన్నస్వామి స్టేడియంలో దాదాపుగా 30వేలమంది పడతారు, కానీ గేట్ల వద్ద దాదాపు రెండు మూడు లక్షలమంది ఉన్నారు. తోపులాట ఉంటుందని ఊహించాం. రాత్రే ఫైనల్ మ్యాచ్ జరిగింది, ఉదయానికి మేం సన్నద్ధం కావాల్సి వచ్చింది. కాకపోతే ఇంత జనాన్ని ఊహించలేదు" అని ముఖ్యమంత్రి చెప్పారు. అయినా చేయగలిగినంతవరకూ ఏర్పాట్లు చేశామన్నారు. మృతి చెందిన వారిలో ఎక్కువమంది యువతేనని ఆయన విచారం వ్యక్తం చేశారు.

**బీజేపీ రాజకీయాలు చేస్తోంది**

ఈ ఘటన విషయంలో బీజేపీ తీరును సిద్ధరామయ్య తప్పుబట్టారు. అనూహ్యంగా వచ్చిన జనం కారణంగా ఈ సంఘటన జరిగినా.. ప్రతిపక్ష బీజేపీ దీనిపై రాజకీయాలు చేస్తోందనీ, కానీ తాను అలా చేయాలనుకోవడం లేదని సీఎం అన్నారు. భద్రతా యంత్రాంగం వైఫల్యమా లేక మరేదైనా ఉందా అనే విషయం తేల్చుకునేందుకు మెజిస్ట్రీరియల్ విచారణకు ఆదేశించినట్టు చెప్పారు. 15రోజుల్లో నివేదిక వస్తుందని ఆయన అన్నారు. ఈ



తొక్కిసలాటలో మరణించినవారి కుటుంబాలకు రూ.10లక్షల ఎక్స్‌గ్రేషియాను ప్రభుత్వం ప్రకటించింది. గాయపడిన వారికి ఉచిత చికిత్సనందిస్తామని తెలిపింది.

పోలీసులను నిందించొద్దు : డిప్యూటీ సీఎం

తొక్కిలాటపై పోలీసులను తప్పు పట్టవద్దని డిప్యూటీ సీఎం డి.కె శివకుమార్ అన్నారు. "పరిస్థితిని చూసి దానికి తగినట్టుగా కార్యక్రమాన్ని ఏర్పాటు చేశాం. ప్రణాళికలను కూడా మార్చాం. చేయగలిగినదంతా చేశాం. అయినా, ఆ జనాన్ని నియంత్రించడం ఎవరి వల్లా కాలేదు. ఇందుకు పోలీసులను నిందించరాదు" అని ఆయన చెప్పారు.

వ్యవధి లేదుమంగళవార రాత్రే ఫైనల్ మ్యాచ్ జరగటం.. ఆ తర్వాత రోజే ఈ వేడుకలను నిర్వహించటంపై అందరిలోనూ ప్రశ్నలను కలగజేస్తున్నాయి. ఈ వేడుకలను తర్వాత నిర్వహించి ఉంటే ఈ పరిస్థితి తలెత్తేది కాదనీ, ఇంత తక్కువ వ్యవధిలో ఎందుకు నిర్వహించారని అంతా అనుకుంటున్నారు. అయితే, ఆర్‌సీబీ తరపున ఆడిన క్రీడాకారుల్లో చాలామంది ఈ రాత్రికే దేశాన్ని వీడాల్సి ఉన్నది. వారికి ఉన్న ఇతర కార్యక్రమాల రద్దీని దృష్టిలో ఉంచుకొని ఈ సన్మాన సభను ఇంత తక్కువ వ్యవధిలో ఏర్పాటు చేయాల్సి వచ్చిందని ముఖ్యమంత్రి రాజకీయ కార్యదర్శి నసీర్ అహ్మద్ చెప్పారు.

**ప్రధాని, రాహుల్, ఖర్గే ప్రభృతుల ఖండన**

తొక్కిసలాట ఘటనపై ప్రధాని మోడీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. బాధితుల కుటుంబాలకు సానుభూతి తెలియచేశారు. గాయపడినవారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ విషాద సమయంలో తన మనస్సు బెంగళూరులోనే ఉందన్నారు. కేంద్రరక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ తీవ్రం ఆందోళనను వ్యక్తం చేశారు. మనిషి జీవితం కంటే ఏ వేడుక కూడా ఎక్కువ కాదని



ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ వ్యాఖ్యానించారు. హృదయవిదారకంగా మారిన పరిస్థితుల పట్ల ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. బాధితుల కుటుంబాలకు అవసరమైన సాయాన్ని కర్నాటక ప్రభుత్వం అందిస్తుందని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే ఈ ఘటనపై తీవ్ర విచారాన్ని వ్యక్తం చేశారు. గాయపడి, ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్న వారిని ముఖ్యమంత్రి, డిప్యూటీ సీఎంలు పరామర్శించారు. కర్నాటక గవర్నర్ తావర్‌చంద్ గెహ్లాట్ తీవ్ర విచారాన్ని వ్యక్తం చేశారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా జాగ్రత్తపడాలన్నారు. మాజీ సీఎం, ఎంపీ బసవరాజు బొమ్మై ఈ ఘటనపై దర్యాప్తు జరిపించాలని డిమాండ్ చేశారు. సరైన ప్రణాళిక లేకపోవడంతోనే ఈ ప్రమాదం జరిగిందనీ, ఇందుకు ప్రభుత్వం పూర్తిగా బాధ్యత వహించాలని కేంద్ర మంత్రి హెచ్.డి.కుమారస్వామి డిమాండ్ చేశారు.

**బాధితులకు రూ. 5లక్షలు**

తొక్కిసలాట ఘటనపై కర్నాటక రాష్ట్ర క్రికెట్ అసోసియేషన్ స్పందించింది. దీనిపై విచారాన్ని వ్యక్తం చేసింది. మరణించినవారి కుటుంబాలకు రూ.5లక్షలు అందచేస్తామని ప్రకటించింది.

# పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు

(మొదటి పేజీ తరువాయి)

కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్ వర్షాకాల సమావేశాల తేదీలను ఖరారు చేసింది. జులై 21 నుంచి ఆగస్టు 12వ తేదీ వరకు ఈ సమావేశాలు జరుగుతాయని పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరెణ్ రిజిజు బుధవారం ప్రకటించారు. మొత్తం 23 రోజుల పాటు సాగే ఈ సమావేశాల్లో పలు కీలక బిల్లులను ప్రవేశపెట్టడంతో పాటు, జాతీయ భద్రత, ఆర్థిక స్థితిగతుల వంటి అంశాలపై కూడా చర్చ జరిగే అవకాశం ఉంది. ఇటీవల జరిగిన పహల్గామ్ ఉగ్రదాడి, అనంతరం భారత సైన్యం చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్' వ్యవహారాలపై పార్లమెంట్‌లో ప్రత్యేకంగా చర్చించాలని విపక్షాలు కొంతకాలంగా డిమాండ్ చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో, వర్షాకాల సమావేశాల్లో ఈ అంశంపై చర్చ జరిగే అవకాశం ఉందని సమాచారం. పహల్గామ్ ఉగ్రదాడి, ఆ తర్వాత జరిగిన పరిణామాలు, ముఖ్యంగా 'ఆపరేషన్ సిందూర్' గురించి ప్రభుత్వ పెద్దలు మౌనం వహిస్తున్నారని, దీనిపై ప్రజల్లో అనేక ప్రశ్నలున్నాయని విపక్షాలు విమర్శిస్తున్నాయి. ఈ అంశంపై చర్చించేందుకు పార్లమెంట్ ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయాలని కోరుతూ 16 ప్రతిపక్ష పార్టీలకు చెందిన 200 మందికి పైగా లోక్ సభ ఎంపీలు ప్రధాని నరేంద్ర మోదీకి లేఖ రాశారు. ఆపరేషన్ సిందూర్ సమయంలో కాల్పుల విరమణకు అంగీకరించడం, ట్రంప్ మధ్యవర్తిత్వంపై విపక్షాలు కేంద్రాన్ని నిలదీస్తున్నాయి. ఈ సమావేశాల్లో ఈ అంశంపై కేంద్ర ప్రభుత్వం వివరణ ఇచ్చే అవకాశం ఉంది.

# జగన్ రాక్షస పాలనపై సమర శంఖంలా 'యువగళం'..

## డిప్యూటీ సీఎం పవన్ ప్రశంస

అమరావతి, **జూన్ 4 ప్రజావినికిడి:**

రాష్ట్ర రాజకీయాలను మలుపుతిప్పిన యువగళం పాదయాత్రపై రూపొందించిన పుస్తకాన్ని యువనేత నారా లోకేశ్... డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌కు అందజేశారు. క్యాబినెట్ సమావేశం సందర్భంగా రాష్ట్ర సచివాలయంలో పుస్తక ప్రతిని పవన్ తో పాటు, ఇతర మంత్రులకు లోకేశ్ అందజేశారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ మాట్లాడుతూ... నాటి రాక్షస పాలనపై ప్రజలను చైతన్యవంతం చేయడంలో యువగళం పాదయాత్ర సఫలీకృత మైందన్నారు. ఆనాటి అనుభవాలను కళ్లకి కట్టినట్లుగా పుస్తక రూపంలో తేవడంపై లోకేశ్‌ను ప్రశంసించారు. ఈ రోజుకి అరాచక పాలన అంతమై ఏడాది పూర్తయిందని, గత ప్రభుత్వ పాలన పీడకలను ఇప్పటికీ జనం మర్చిపోలేదని తెలిపారు. యువగళం పాదయాత్ర నాటి అనుభవాలను ఈ సందర్భంగా యువనేత లోకేశ్... పవన్ కల్యాణ్‌తో పంచుకున్నారు.

# రాజోలిలో ఇథనాల్ చిచ్చు

● రాజోలిలో ఇథనాల్ పరిశ్రమ ఏర్పాటుపై రైతుల తీవ్ర ఆగ్రహం

పరిశ్రమ ఏర్పాటు వ్యవహారం తీవ్ర ఉద్రిక్తతకు దారితీసింది. పరిశ్రమ ఏర్పాటును వ్యతిరేకిస్తున్న రైతులు బుధవారం ఆందోళనను ఉద్ధృతం చేసి, నిర్మాణ ప్రాంతంలోకి చొచ్చుకెళ్లి విధ్వంసానికి పాల్పడ్డారు.. ఈ ఘటనతో ఆ ప్రాంతంలో భయానక వాతావరణం నెలకొంది. పెద్ద ధన్వాడ వద్ద గాయత్రి కంపెనీ ఇథనాల్ పరిశ్రమను ఏర్పాటు చేసేందుకు సన్నాహాలు చేస్తోంది. అయితే, ఈ పరిశ్రమ ఏర్పాటును స్థానిక రైతులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. దాదాపు 12 గ్రామాల ప్రజలు ఈ ఆందోళనలో పాలుపంచుకుంటున్నారు. మంగళవారం కంపెనీ ప్రతినిధులు పరిశ్రమ నిర్మాణ పనులు ప్రారంభించేందుకు కూలీలను తీసుకురావడంతో రైతుల ఆగ్రహం కట్టలు తెంచుకుంది.

ఈ నేపథ్యంలో, బుధవారం ఉదయం పెద్ద ఎత్తున రైతులు, మహిళలు పరిశ్రమ ఏర్పాటు చేయతలపెట్టిన ప్రాంతానికి చేరుకున్నారు. పోలీసుల బందోబస్తు ఉన్నప్పటికీ, ఆందోళనకారులు నిర్మాణ పనుల కోసం ఏర్పాటు చేసిన టెంట్లను పీకివేశారు. అక్కడున్న సామగ్రిని ధ్వంసం చేశారు. పనులు చేసేందుకు వచ్చిన కూలీలను రాళ్లతో తరిమికొట్టడంతో వారు భయంతో అక్కడి నుంచి పరుగులు తీశారు. ఈ ఘటనతో పెద్ద ధన్వాడలో ఒక్కసారిగా ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. సమాచారం అందుకున్న పోలీసులు భారీగా మోహరించి పరిస్థితిని అదుపులోకి తీసుకొచ్చేందుకు ప్రయత్నిస్తున్నారు. రైతులను శాంతింపజేసేందుకు చర్చలు జరుపుతున్నట్లు తెలిసింది. అయినప్పటికీ, రైతులు తమ ఆందోళన విరమించేది లేదని, పరిశ్రమ ఏర్పాటును అడ్డుకుని తీరుతామని స్పష్టం చేస్తుండటంతో ఉద్రిక్తత కొనసాగుతోంది.

# ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి సర్కార్ సానుకూలం

(మొదటి పేజీ తరువాయి)

మా ప్రభుత్వం బా ధ్యత, సానుకూలంగా స్పం దించి సమస్యలు పరిష్కరించాలని సీఎం రేవంత్ రెడ్డి మంత్రుల సబ్ కమిటీని, అధికారుల కమిటీని నియమించారని ఆయన తెలిపారు. బుధవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో సబ్ కమిటీ సభ్యులు మంత్రులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ సలహాదారు కేశవరావు తదితరులతో కలిసి సమావేశంలో పాల్గొన్నారు. ఉద్యోగుల సమస్యలపై మీ అందరితో చర్చించి సాధ్యమైనంత త్వరగా సమస్యల పరిష్కారానికి సానుకూలంగా నిర్ణయం తీసుకునే విధంగా సీఎం రేవంత్ రెడ్డి మంత్రుల కమిటీకి సూచించారని డిప్యూటీ సీఎం తెలిపారు. ఉద్యోగుల సమస్యలపై నియమించిన త్రీమెన్ కమిటీ ఉద్యోగ సంఘాలతో పలుమా ర్లు సమావేశమై విజ్ఞప్తులను స్వీకరించారు. మీ వద్ద స్వీకరించిన స మాచారాన్ని కమిటీకి పలు దఫాలుగా వివరించారు. గత కొన్ని సం వత్సరాలుగా బకాయిలు పేరుకుపోవడంతో అన్ని ఒకేసారి చేయలేకపోయామని, ఇక ఎక్కువ కాలం పెండింగ్లో పెట్టకుండా ఉద్యోగుల సమస్యలకు పరిష్కారం చూపాలన్నదే ప్రభుత్వ ఆలోచన అని డి ప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఉద్యోగ సంఘాలకు వివరించారు. గు రువారం క్యాబినెట్ సమావేశం నేపథ్యంలో అధికారుల నివేదికతో పాటు నేరుగా ఉద్యోగ సంఘాలతో చర్చించాలని నిర్ణయించినట్టు తె లిపారు. ఉద్యోగులు ప్రభుత్వంలో భాగస్వాములు గా ప్రజా ప్రభు త్వం భావిస్తుందని తెలిపారు. ప్రజలకు చేయాల్సిన పనులు, అం దించాల్సిన సంక్షేమ కార్యక్రమాలు, ప్రభుత్వ ఆదాయం, వ్యయం వీటన్నిటితో పాటు ఉద్యోగ వ్యవస్థకు ఇవ్వాల్సినవి రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యతగా భావిస్తుందని డిప్యూటీ సీఎం వివరించారు. ఒకవైపు ప్రజలకు మరోవైపు ఉద్యోగులకు ఇబ్బందులు కలగకుండా కలిసి కూర్చుని చర్చించుకుని ముందుకు పోవాలన్న ఆలోచనతోనే కేబినెట్ సమావేశానికి ముందు ఉద్యోగ సంఘాలతో సమావేశమైనట్టు డిప్యూటీ సీఎం తెలిపారు. గత పది సంవత్సరాల పాలనతో ఆర్థిక ఇబ్బందులు తలెత్తాయి అయినప్పటికీ ఉద్యోగులకు సాధ్యమైనంత మేరకు మేలు చేయాలని, వారి సమస్యలు పరిష్కరించాలన్న ఆలోచనలో భాగంగానే తమ ప్రభుత్వం రాగానే మొదటి తారీకునే జీతాలు చెల్లిస్తుందన్నారు. గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను కొనసాగిస్తూనే కొత్త పథకాలు పెద్ద సంఖ్యలో తీసుకువచ్చామని, విజయవంతంగా అమలు చేస్తున్నామని వివరించారు. వీటికి తోడు ఉద్యోగుల డిమాండ్లను పరిష్కరించాలన్న తపనలో ప్రజా ప్రభుత్వం ఉందని డిప్యూటీ సీఎం తెలిపారు. వనరులు సమకూర్చుకుని ప్రజలపై అదనంగా ఒక్క రూపాయి భారం పడకుండా ముందుకు పోతున్నామన్నారు. ఉద్యోగుల సంక్షేమం కోసం ఆర్థికపరమైన కసరత్తు చేస్తున్నామని, ఈ కసరత్తు విజయవంతం కావాలని మనసున్న ప్రభుత్వం కోరుకుంటుందని వివరించారు. ఉద్యోగులకు మంచి చేయాలన్న ఆలోచనతోనే పలుమార్లు సమావేశాలు నిర్వహించామని వివరించారు. ప్రభుత్వ ఆదాయానికి, ఖర్చుకు చేయాల్సిన పనులను బేరీజు వేసుకుని ఆర్థిక భారం ఉన్నప్పటికీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని సీఎం రేవంత్ రెడ్డి బలంగా ఉన్నారని డిప్యూటీ సీఎం ఉద్యోగ సంఘాలకు భరోసా ఇచ్చారు. ఉద్యోగుల కుటుంబాల్లో పెళ్లిళ్లు, ఆసుపత్రుల ఖర్చులకు సంబంధించిన సమస్యలపై కేబినెట్ సహచరులం అంతర్గతంగా పలుమార్లు చర్చించుకున్నామని, ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలన్న అంశంపై ఎవరికీ భిన్నాభిప్రాయం లేదని తెలిపారు.

# ఎర్రగడ్డ ఘటనపై సర్కార్ సీరియస్




కలుషిత ఆహారం ఘటనలో ఒక రోగి మృతి చెందగా, 92 మంది అస్వస్థతకు గురయ్యారు. వారిలో 18 మందిని మెరుగైన వై ద్యం కోసం ఒయు ఆసుపత్రికి తరలించారు. డిశ్చార్జి కమిటీ (డీసీ) వార్డులో ఉం టున్న భూపాలపల్లికి చెందిన కరణ్ (30) అనే వ్యక్తి తీవ్ర అస్వస్థతతో మంగళవారం ఉదయం చనిపోవడంతో ఘటన వెలుగులోకి వచ్చింది. ఉస్మానియా నుంచి ప్రత్యేక బృందాన్ని ర ప్పించి పర్యవేక్షిస్తున్నారు. మిగిలిన బాధితు ల పరిస్థితి నిలకడగా ఉందని వైద్యులు తెలిపారు. సోమవారం రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆసుపత్రిలో ప్రత్యేకంగా చక్కెర పరమాన్నం చేశారు. దీంతోపాటు అన్నం, కూర, అరటి పండ్లు, గుడ్లను రోగులకు వడ్డించారు. సాయంత్రం డీసీ వార్డు, కోర్టు వార్డుల్లో మొత్తం 71 మంది రోగులకు వాంతులు, విరేచనాలు కావడంతో వైద్యాధికారులు వారికి చికిత్స అందించారు. డీసీ వార్డులో ఉన్న కరణ్ జ్వరం, ఇతర సమస్యలతో తీవ్ర అస్వస్థతకు గురయ్యాడు. చికిత్స పొందుతూ మంగళవారం ఉదయం మృతి చెందాడు. ఎర్రగడ్డ ఆసుపత్రిలో నల్లా నీటిని ఆర్వో ప్లాంట్లకు పంపి వాటి ద్వారా రోగులకు సరఫరా చేస్తున్నారు. స్టీలు బిందెల్లో పట్టిన ఆ నీటిని రోగులు గ్లాసులతో ముంచుకుని తాగుతుంటారని అధికారులు తెలిపారు. ఇలా తాగునీరు కలుషితమైందా అనే కోణంలోనూ పరిశీలిస్తున్నారు. ఈ సంఘటనకు కారణాలు తెలుసుకునేందుకు నమూనాలను పరీక్షలకు పంపామని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ అనిత చెప్పారు.

**బాధితులకు మెరుగైన వైద్యం అందిస్తున్నాం : మంత్రి దామోదర్ రాజనర్సింహ**

హైదరాబాదులోని ఎర్రగడ్డ మానసిక ఆరోగ్య కేంద్రంలో అస్వస్థతకు గురైన బాధితులను రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజ నర్సింహ పరామర్శించారు. జరిగిన సంఘటన పై మంత్రి విచారం వ్యక్తం చేశారు. ఇలాంటి ఘటనలు పునరావృత్తం కాకుండా చర్యలు చేపడుతున్నామని మంత్రి వెల్లడించారు. ఆసుపత్రి డైట్ కాంట్రాక్టర్ ను తొలగించాలని మంత్రి అధికారులను ఆదేశించారు. బాధితులకు మెరుగైన వైద్యాన్ని అందిస్తున్నామన్నారు. అస్వస్థతకు గురైన వారందరి ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందన్నారు.

**ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు : హైదరాబాద్ ఇన్‌ఛార్జి మంత్రి పొన్నం ప్రభాకర్**

ఎర్రగడ్డ మానసిక ఆసుపత్రిలో కలుషిత ఆహార ఘటన తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిందని, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటామని హైదరాబాద్ ఇన్‌ఛార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురశెట్టి పర్యవేక్షణలో ఉన్నతాధికారులతో విచారణ జరిపించడం జరిగిందని, ఘటనకు కారణమైన వారిపై చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. ఫుడ్ కాంట్రాక్టు ను రద్దు చేయడం జరిగిందని, ఘటనకు బాధ్యులైన అధికారి పై చర్యలు తీసుకోవడం జరిగిందని పేర్కొన్నారు. వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ గారు వైద్యులతో మాట్లాడుతూ పర్యవేక్షిస్తున్నారు. అస్వస్థకు గురైన వారికి నాణ్యమైన వైద్యం అందిస్తున్నామని, ప్రస్తుతం వారి ఆరోగ్యం నిలకడగా ఉందన్నారు. ప్రభుత్వం వారికి అండగా ఉంటుందని, ఎక్కడా ఇబ్బందులు లేకుండా చూసుకుంటున్నామని తెలిపారు.

**ఫుడ్ పాయిజన్ ఘటన బాధాకరం : ఎంపీ అనిల్ కుమార్ యాదవ్**

ఎర్రగడ్డ మానసిక వైద్యశాలలో ఫుడ్ పాయిజన్ ఘటన బాధాకరమని, ఒక రోగి మృతి చెందడం దురదృష్టకరమని ఎంపీ అనిల్ కుమార్ యాదవ్ అన్నారు. బుధవారం హాస్పిటల్‌కి వెళ్లి బాధితులను పరామర్శించారు. సూపరింటెండెంట్‌ని కలిసి రోగుల ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అలాగే రోగులకు అందిస్తున్న భోజనాన్ని, వంటశాలను తనిఖీ చేశారు. ఫుడ్ పాయిజన్‌కు కారణమైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.

# కెసిఆర్‌ను బద్నాం చేసేందుకే కాళేశ్వరం కమిషన్

## ఇందిరాపార్కు వద్ద నిర్వహించిన ధర్నాలో బిఆర్ఎస్ ఎంఎల్‌సి కవిత

హైదరాబాద్ **జూన్ 4 ప్రజావినికిడి:**

రాజకీయ దురుద్దేశంతోనే మాజీ సిఎం కెసిఆర్‌కు నోటీసులు ఇ చ్చారని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత వి మర్శించారు. నోటీసులను నిరసిస్తూ బుధవారం తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో ఇందిరా పార్క్ ధర్నాచౌక్ వద్ద నిర్వహించిన మహాధర్నాలో కవి త మాట్లాడుతూ కేసీఆర్ ఏం తప్పు చేశారని నోటీసులు ఇచ్చారని ప్రశ్నించారు. ఆయనకు ఇచ్చారంటే మొత్తం తెలంగాణకు ఇచ్చినట్లే అని పేర్కొన్నారు. తెలంగాణ భూములకు నీళ్లు ఇవ్వడమే కేసీఆర్ చేసిన తప్పా అని నిలదీశారు. తెలంగాణ లో కాంగ్రెస్ ప్రభుత్వం కమిషన్లు, కాంట్రాక్టర్ల కో సమే పని చేస్తోందని కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో కేసీఆర్ కు నోటీసులు ఇచ్చిన కమిషన్ ఈ ప్రాజెక్టు కోసం 90 శాతం పంప్ హౌస్ లు క ట్టిన మెఘా కృష్ణారెడ్డికి ఎందుకు నోటీసులు ఇవ్వలేదని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ప్ర శ్నించారు. కేవలం కుట్రపూరితంగా ప్రభుత్వం వ్యవహరిస్తోందన్నారు. కేసీఆర్ ఏం తప్పు చేశారని ఆయనకు నోటీసులు ఇచ్చారని నీళ్లు తీసుకురావడం ఆయన చేసిన తప్పా? తెలంగాణను అ భివృద్ధి పథంలో నడిపించడం తప్పా అని నిలదీశారు. కాళేశ్వరం ప్రాజెక్టు అంటే కేవలం మూడు బ్యారేజీలేనా అని ప్రశ్నించారు. ఈ ప్రభుత్వం వేసిన కమిషన్ కాళేశ్వరం కమిషన్ కాదని అది కాంగ్రెస్ కమిషన్ అని ఆరోపించారు. కేసీఆర్ కాబట్టి కాళేశ్వరం లాంటి మల్టీలెవల్ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును ఆలోచన చేశారని అదే కాంగ్రెస్ ఇటువంటి ప్రాజెక్టును ఏనాడైనా ఆలోచన చేసిందా అని ప్రశ్నించారు. ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టులో తెలంగాణకు కేవలం 16 టీఎంసీలు మాత్రమే వచ్చేలా కాంగ్రెస్ ప్రభుత్వం ఆలోచన చేస్తే దాన్ని కేసీఆర్ మార్చి 141 టీఎంసీలకు పెంచారని చెప్పారు. కాళేశ్వరంతో కేసీఆర్ కు పేరు వస్తుందని ఆయన్ను బద్నాం చేయడానికి కుట్ర చేస్తోందన్నారు. నీళ్లిచ్చిన కేసీఆర్ కు నోటీసులు ఇవ్వడం అంటే ఇది నిజంగా సిగ్గుచేటని కాంగ్రెస్ నాయకులారా కబర్దార్ అని హెచ్చరించారు. గోదావరి నుంచి 200 టీఎంసీల నీళ్లను బనకచర్ల ప్రాజెక్టుకు



ఎత్తుకుపోతానని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు కాలర్ ఎగరేసి చెబుతుంటే దీన్ని అడ్డుకునేలా లేఖ రాయడానికి సీఎం రేవంత్ రెడ్డికి ఎందుకు ధైర్యం రావడం లేదని ప్రశ్నించారు. జాతీయ హోదా తీసుకొచ్చే బాధ్యత ఈటల తీసుకోవాలికాంగ్రెస్ ప్రభుత్వం మేడిగడ్డకు చిన్న చిన్న మరమ్మతులు కూడా చేయట్లేదు. తెలంగాణ నీళ్లను ఏపీ తరలించుకుపోతుంటే సీఎం రేవంత్‌రెడ్డి స్పందించట్లేదు. గోదావరి-పెన్నా అనుసంధానం పేరిట నీళ్ల తరలింపును అడ్డుకోవాలి. బీజేపీ లో ఉన్న తెలంగాణ బిడ్డ ఈటల రాజేందర్ కూడా మాట్లాడకపోవడం శోచనీయం అన్నారు. గోదావరి-బనకచర్లను ఆపే బాధ్యతను ఆయన తీసుకోవాలి. కాళేశ్వరానికి జాతీయ హోదా తీసుకొచ్చే బాధ్యతను కూడా ఈటల తీసుకోవాలని కవిత అన్నారు. అఫెక్స్ కౌన్సిల్ మీటింగ్ పెట్టమని ఎందుకు అడగడం లేదన్నారు. బనకచర్లను తక్షణమే ఆపాలని డిమాండ్ చేశారు. తుపాకుల గూడెం వద్దే లింకేజ్ పాయింట్ ఉండాలని తక్షణమే కేంద్ర ప్రభుత్వానికి రేవంత్ రెడ్డి లేఖ రాయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ తెలంగాణకు ద్రోహం చేస్తుంటే బీజేపీ మౌనంగా ఉందన్నారు. చంద్రబాబుపై ఆధారపడే కేంద్రంలో బీజేపీ అధికారంలో ఉందని అందువల్లే చంద్రబాబు తెలంగాణ జల దోపిడి చేస్తున్నా కిషన్ రెడ్డి, బండి సంజయ్ ఒక్క మాట మాట్లాడటం లేదన్నారు. బీజేపీలో ఈటల రాజేందర్ అన్న ఒక్కరే తెలంగాణ బిడ్డ ఉన్నారు. ఆయన సైతం మాట్లాడం లేదన్నారు. పదవుల కోసం పెదవులు మూసుకున్నారన్న అపవాదు ఈటల అన్న తెచ్చుకోవద్దన్నారు. గోదావరి, పెన్నా లింకేజ్ పాయింట్ తుపాకుల గూడెం వద్దనుంచే ఉండేలా ఈటల రాజేందర్ ప్రత్యేక బాధ్యతలు తీసుకోవాలన్నారు. తెలంగాణకు నీళ్ల విషయంలో జరుగుతున్న అన్యాయం విషయంలో సీఎం రేవంత్ రెడ్డి, బీజేపీ చర్యలు తీసుకోకపోతే తెలంగాణ జాగృతి తరపున కార్యాచరణ తీసుకుంటామన్నారు. ఈ సందర్భంగా కవిత తన స్పీచ్ ను కాసేపు ఉర్దులో కొనసాగించడం ఆసక్తిగా మారింది. ఎల్కతుర్తి సభలో ఉర్దులో కేసీఆర్ మాట్లాడకపోవడాన్ని, బీజేపీపై విమర్శలు చేయకపోవడాన్ని కవిత తన లేఖలో కీలకంగా పేర్కొన్న సంగతి తెలిసిందే. ఈ మీటింగ్ లో కవిత ఉర్దులో మాట్లాడటంతో పాటు బీజేపీపై విమర్శలు గుప్పించారు. 8 మంది బీజేపీ ఎంపీలు ఉన్నా తెలంగాణకు 8 రూపాయలు నిధులు తేలేకపోయారని ఆమె విమర్శలు సంధించారు. కాగా బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు ఎవరూ ఈ ధర్నాకు హాజరు కాకపోవడం గమనార్హం. ఈ కార్యక్రమంలో తెలంగాణ జాగృతి ప్రధాన కార్యదర్శి నవీన్ ఆచారి, ఉపాధ్యక్షులు దాస్యం విజయభాస్కర్, సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు శ్రీధర్ రావు, యువజన రాష్ట్ర అధ్యక్షులు సంపత్ గౌడ్, మహిళ రాష్ట్ర అధ్యక్షురాలు మరిపెల్లి మాధవి, విద్యార్థి రాష్ట్ర అధ్యక్షుడు రాము యాదవ్, జాగృతి నాయకులు అప్పాల నరేందర్ యాదవ్, జాగృతి ఇటలి అధ్యక్షుడు తానింకి కిషోర్ యాదవ్, పబ్బోజు విజేందర్, ఈగ సంతోష్, అర్చన సేనాపతి, మాడ హరీశ్ రెడ్డి, లలిత యాదవ్, పరకాల మనోజ్ గౌడ్, మహేందర్ ముదిరాజ్, యూపీఎఫ్ కన్వీనర్ బొల్లా శివశంకర్, కో ఆర్డినేటర్ ఆలకుంట హరి, యూపీఎఫ్ కో కన్వీనర్లు ఆర్ వి మహేందర్, కోల శ్రీనివాస్, నరహరి, విజయేంద్ర సాగర్, ఏల్చల దత్తాత్రేయ, గొరిగే నరసింహ, టి నరేష్ కుమార్, డి కుమార స్వామి, కే ప్రవీణ్, రాచమల్ల బాలకృష్ణ, మురళి కృష్ణ, సల్వా చారి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా చంద్రశేఖర్ రెడ్డి జన్మదిన వేడుకలు..



**ప్రజావినికిడి,(ఎల్బీనగర్):** చైతన్యపురి డివిజన్ బిఆర్ఎస్ నాయకుడు సొంటి చంద్రశేఖర్ రెడ్డి జన్మదిన వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి.న్యూ దిల్సుఖ్నగర్ లోని కమ్యూనిటీ హాల్ లో అభిమానులు కార్యకర్తలు శ్రేయోభిలాషులు కుటుంబ సభ్యుల మధ్యన వేడుకలు నిర్వహించగా కేక్ కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టారు. అభిమానులు భారీ గజమాలతో చంద్రశేఖర్ రెడ్డిని ఘనంగా సత్కరించారు. అనంతరం.ప్రజలందరికీ అన్నదానం నిర్వహించారు. కర్మన్ఘాట్ హనుమాన్ టెంపుల్ మాజీ డైరెక్టర్ చాతిరి మదు సాగర్ పూలమాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారుఈ కార్యక్రమంలో పలువురు నాయకులు శాలువాలు పూలమాలలు తో ఘనంగా సత్కరించి అభినందించారు.

## రెండు చోట్ల గంజాయి పట్టివేత..



ప్రజావినికిడి,(అబిడ్స్):
ధూల్‌పేట్‌లోని బలరాంగల్లీలో ఎస్ టి ఎఫ్ ఏ టీమ్ ఎక్సైజ్ సిబ్బంది దాడి చేసి గంజాయిని పట్టుకున్నారు. ఈ దాడిలో 1.144 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు.
ఈ కేసులో ఉమేష్ సింగ్,అరుణ బాయి, గోపాల్ సింగ్‌లపై కేసు నమోదు చేశామని ఎస్ టిఎఫ్ టీమ్ లీడర్ అంజి రెడ్డి తెలిపారు. నిందితులను, గంజాయిని దూల్‌పేట్ ఎక్సైజ్ స్టేషన్‌లో అప్పగించారు.

## వన్ నేషన్ వన్ ఎలక్షన్ ఒకే దేశం ఒకే ఎన్నిక..






**ప్రజావినికిడి,(మెదక్):**అన్ని పార్టీలకతీతంగా యువజన సంఘాలు కుల సంఘాలు విద్యార్థులు వ్యవసాయదారులు ప్రతి ఒక్క భారతీయ పౌరుడు ఒకే దేశం ఒకే ఎన్నిక విధానం తెలుసుకోవడానికి భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ రాష్ట్రపతి ద్రౌపది ముర్మ ఈ దేశ ప్రజలలో చర్చ జరపడానికి వాళ్ళ అభిప్రాయం తీసుకోవడానికి వాళ్ళకి అవగాహన కల్పించడానికి కుల సంఘాల సభ్యులను కలవడంలో భాగంగా ఈరోజు మెదక్ పట్టణంలో బ్రాహ్మణ సంఘం అలాగే విశ్వబ్రాహ్మణ స్వర్ణకారుల సంఘలను కలవడం జరిగింది.ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ మెదక్ జిల్లా అధ్యక్షుడు వాల్దాస్ రాధా మల్లేష్ గౌడ్ వన్ నేషన్ వన్ ఎలక్షన్ స్పీకర్ గడ్డం శ్రీనివాస్ వన్ నేషన్ వన్ ఎలక్షన్ జిల్లా కన్వీనర్ సంతోష్ రెడ్డి కో కన్వీనర్ రంజిత్ రెడ్డి,రాజేందర్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎంఎల్ఎన్ రెడ్డి రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ సుభాష్ గౌడ్ ఓబీసీ మోర్చా రాష్ట్ర నాయకులు రమేష్ గౌడ్ ఓబీసీ మోర్చా అధ్యక్షులు గడ్డం కాశీనాథ్ జిల్లా నాయకులు నారాయణ రెడ్డి, లోకేష్, కల్కి నాగరాజు,పట్టణ బిజెపి అధ్యక్షులు నాయిని ప్రసాద్ బిజెపి నాయకులు నగేష్ గౌడ్ ఆంజనేయులు రాజు, లోకేష్ తదితరులు పాల్గొననున్నారు.

## అత్తాపూర్ లో స్వాన్‌క్రెస్ట్ ప్రీ స్కూల్ ఘనంగా ప్రారంభం..
### పాల్గొన్న ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్..





**ప్రజావినికిడి,(హైదరాబాద్):**
హైదరాబాద్ జూన్ 4, అత్తాపూర్ లోని నలందా నగర్ లో స్వాన్‌క్రెస్ట్ ప్రీ స్కూల్ బుధవారం నాడు ఘనంగా ప్రారంభమైంది.ఈ కార్యక్రమానికి రాజేంద్రనగర్ నియోజకవర్గ శాసనసభ్యులు ప్రకాష్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై స్కూల్‌ను అధికారికంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, చిన్నారుల భవిష్యత్తు దృష్ట్యా నాణ్యత గల ప్రాథమిక విద్యను అందించడానికి ఈ తరహా విద్యాసంస్థలు అవసరమని అన్నారు. స్కూల్ డైరెక్టర్లు శ్రీమతి శ్వేతా రవి ని అభినందించిన ఆయన,విద్యార్థుల సమగ్రాభివృద్ధికి కృషి చేయాలని కోరారు. తాను అన్ని విధాలుగా పూర్తి సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమానికి గెస్ట్ ఆఫ్ హానర్‌గా గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ టి.మల్లేష్ ముదిరాజ్ హాజరై స్కూల్ నిర్వహణను అభినందిస్తూ శుభాకాంక్షలుతెలిపారు అలాగే టీపీసీసీ కి చెందిన ఎం.భాస్కర్ గౌడ్ ఎం.రవీందర్ గౌడ్, నలందా నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ రాజ్ గోపాల్ కమిటీ మెంబర్స్ ప్రత్యేక అతిథులుగా పాల్గొని,స్కూల్ విజన్ మిషన్‌ను మెచ్చుకుని తమ మద్దతును ప్రకటించారు.
ఈ ప్రారంభోత్సవం సందర్భముగా,
స్వాన్‌క్రెస్ట్ ప్రీ స్కూల్ పిల్లల ఉజ్వల భవిష్యత్తుకు బలమైన పునాదుల్ని వేస్తుందన్న నమ్మకాన్ని నిర్వాహకులు వ్యక్తం చేశారు.

## సూట్‌కేసులో యువతి మృతదేహం
### మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా బాచుపల్లిలో ఘటన



నిజాంపేట్ **జూన్ 4 ప్రజావినికిడి:**
సూట్‌కేసులో గుర్తు తెలియని యువతి మృతదేహం లభ్యమైన ఘటన మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా బాచుపల్లిలో కలకలం రేపింది. బాచుపల్లి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. బుధవారం విజయదుర్గా ఓనర్స్ అసోసియేషన్ కాలనీలోని డాక్టర్ రెడ్డీస్ ల్యాబ్స్ పక్కనున్న నిర్మానుష్య ప్రాంతంలో పడి ఉన్న సూట్‌కేసులో నుంచి దుర్వాసన రావడంతో స్థానికులు బాచుపల్లి పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించగా సూట్‌కేస్‌లో గుర్తు తెలియని యువతి మృతదేహం ఉంది. సుమారు 25 నుంచి 30 ఏండ్లు గల యువతి, మెరూన్ కలర్ పంజాబీ డ్రెస్ ధరించి ఉంది. అయితే ఆ మహిళను ఎక్కడో చంపేసి మృతదేహాన్ని సూట్‌కేసులో వేసుకొని ఇక్కడికి తీసుకొచ్చి పడేసినట్టుగా పోలీసులు అనుమానిస్తున్నారు. సంఘటనా స్థలాన్ని బాలనగర్ డీసీపీ కె.సురేష్ కుమార్ సందర్శించి స్థానిక పోలీసులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. మహిళను గుర్తించడం, మృతికి గల కారణాలపై విచారణ చేపట్టారు. అయితే మృతదేహం కుళ్ళిపోయిన విధానాన్ని బట్టి సుమారు ఐదు రోజులకు ముందే సూట్‌కేసును ఇక్కడ పడేసినట్టు పోలీసులు అనుమానిస్తున్నారు. పరిసరాల పోలీస్ స్టేషన్ల పరిధిలో ఈ వయసు గల మహిళల మిస్సింగ్ కేసులపై బాచుపల్లి పోలీసులు ఆరా తీస్తున్నారు. ఈ మేరకు బాచుపల్లి పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

### వికసిత్ భారత్ కు 11 ఏళ్ళు....11 ఏళ్ళలో వికసిత్ భారత్ అమృత కాలం
## శంషాబాద్ ఎలైట్ హెూటల్ లో జిల్లా కార్యశాల

**ముఖ్య అతిథిగా కర్ణాటక బెల్గాం ఎమ్మెల్యే అభయ్ పటేల్.. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.ప్రేమేందర్ రెడ్డి..**
**బీజేపీ జిల్లా అధ్యక్షుడు రాజభూపాల్ గౌడ్ అధ్యక్షతన నిర్వహించిన జిల్లా కార్యశాల..**







**ప్రజావినికిడి,(శంషాబాద్):**బుధవారం రోజు రంగా రెడ్డి జిల్లా జిల్లా కార్యశాల సమావేశం శంషాబాద్ లోని ఎలైట్ హెూటల్ లో మన ప్రధాన మంత్రి నరేంద్రమోదీ పరిపాలనకు నేటి తో 11 ఏళ్ళు పూర్తి అయినది.11 ఏళ్ళలో వికసిత్ భారత్ అమృత కాలం సేవ, సుపరిపాలన,పేదల సంక్షేమం కు 11 ఏళ్ళు పూర్తి అయిన సందర్భంగా రాబోయే కాలంలో బీజేపీ అభివృద్ధి గురించి చర్చించారు.ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందె బాబయ్య,కమ్మరి భూపాల్ చారి, కక్కునూరి వెంకటేష్ గుప్తా,కందురీ మనోహర్ రెడ్డి, శేరి విష్ణువర్ధన్ రెడ్డి,అధ్యక్షులు హరిభూషన్ పటేల్,చిట్టం లక్ష్మి కాంత్ రెడ్డి,రాజు, అరవింద్,మహేందర్ రెడ్డి,శ్యామ్ సుందర్ రెడ్డి,బోయ కుర్మయ్య, పసుపుల ప్రశాంత్, శ్రీనివాస్ చారి తదితరులు పాల్గొన్నారు.

## మానసిక రోగుల పట్ల మరింత శ్రద్ధ పెట్టాలి



హైదరాబాద్ **జూన్ 4 ప్రజావినికిడి:**
మానసిక రోగుల పూర్తి సంరక్షణ బాధ్యత ప్రభుత్వానిదే. ఇతరులకు భిన్నంగా సొంతంగా తమ పనులు తాము చేసుకోలేని తీవ్రమైన మానసిక వైకల్యం కలిగిన వారిని కుటుంబాల్లో కొనసాగించలేక దీర్ఘకాలంపాటు ఆస్పత్రుల్లో చికిత్స కోసం ఉంచుతుంటారు. ఈ నేపథ్యంలో 2017లో కేంద్ర ప్రభుత్వం మానసిక ఆరోగ్య సంరక్షణ చట్టాన్ని ఆమోదించింది. ఈ చట్టం ప్రకారం మానసిక వైకల్యం కలిగిన వారి ఆహారం, వసతి, ఆరోగ్య సంరక్షణ తదితర బాధ్యతలన్ని ప్రభుత్వమే చూసుకోవాల్సి ఉంటుంది. ప్రతి జిల్లాలో వీరి కోసం ప్రత్యేకంగా ఒక సెంటర్ ఏర్పాటు చేయాల్సి ఉంది. అయితే ఈ చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయకపోవడంతో హైదరాబాద్‌లోని ఎర్రగడ్డ మానసిక చికిత్సాలయంపైనే ఎక్కువగా ఒత్తిడి ఉన్నట్టు తెలుస్తున్నది.
మానసిక వైకల్యం ఉన్న రోగులు కావడంతో వీరి పట్ల సానుభూతి కలిగిన సిబ్బందిని పూర్తి స్థాయిలో వినియోగించాల్సి ఉంటుంది. వీరికందిస్తున్న సేవలను నిరంతరం పర్యవేక్షించే విషయంలో తగినంత నిఘా కొరవడినట్టు మానసిక ఆస్పత్రిలో చోటు చేసుకున్న ఫుడ్ పాయిజనింగ్ ఘటనతో స్పష్టమైంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి నిధులు వస్తున్నా%ొ%
వాటిని సరిగ్గా వినియోగించాల్సిన విధుల్లో ఉన్నవారు నిర్లక్ష్యంగా వ్యవహరించడంతోనే ఈ ఘటన చోటు చేసుకున్నట్టు ప్రాథమికంగా తేల్చారు. ఉన్నతాధికారులు నిరంతరం నిఘా పెడితే తప్ప ఇలాంటి ఘటనలు ఫుల్‌స్టాప్ పడే పరిస్థితి కనిపించడం లేదు. కేవలం ఒకరిద్దరి తొలగింపుతోనే పరిస్థితి పూర్తిగా చక్కబడదనీ, పూర్తి స్థాయిలో ప్రక్షాళన చేయాల్సిన అవసరముందని నిపుణులు సూచిస్తున్నారు. 2017 మెంటల్ హెల్త్ చట్టాన్ని పూర్తి స్థాయిలో అమలు చేయాలని కోరుతున్నారు

## కాంగ్రెస్ పార్టీతోనే ఇందిరమ్మ ఇంటి కల నెరవేరుతుంది..

**ఎమ్మెల్యే"వీర్లపల్లి శంకర్" ఆధ్వర్యంలో ప్రతి కాంగ్రెస్ కార్యకర్త ఇల్లులేని పేదవానికి ఇళ్ళు ఇప్పించేందుకు కృషి..**

**మున్సిపల్ మాజీ కౌన్సిలర్ నడికుడ సరిత యాదగిరి యాదవ్..**



**ప్రజావినికిడి,(షాద్ నగర్):**
కాంగ్రెస్ పార్టీతోనే ఇందిరమ్మ ఇళ్ల సహకారం అవుతుందని,షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆధ్వర్యంలో ప్రతి కాంగ్రెస్ కార్యకర్త గడపగడపకు వెళ్లి ఇళ్ళు లేని నిరు పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు అందేందుకు కృషి చేస్తున్నట్లు షాద్ నగర్ మున్సిపల్ మాజీ కౌన్సిలర్ నడికూడ సరిత యాదగిరి యాదవ్ అన్నారు. బుధవారం రోజు షాద్నగర్ మున్సిపల్ పరిధి 22వ వార్డు రతన్ కాలనీలో ఇందిరమ్మ ఇల్లు సాంక్షన్ అయిన పనుల ను స్థానిక మాజీ కౌన్సిలర్ నడి కూడ సరిత యాదగిరి యాదవ్ పరిశీలన చేయడం జరిగింది.ఈ సందర్భంగా మాజీ కౌన్సిలర్ మాట్లాడుతూ, ప్రభుత్వం చేపట్టిన నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు కార్యక్రమాన్ని ప్రతి కాంగ్రెస్ కార్యకర్త గడపగడపకు చేర వేస్తున్నట్లు తెలిపారు. లబ్ధిదారులు మున్సిపల్ అధికారులు ఇచ్చిన ఆదేశానుసారం పనులు త్వరగా పూర్తిచేసుకుని సగర్వంగా సమాజంలో తిరగవచ్చునని ఆమె తెలిపారు.22వ వార్డులో ఇందిరమ్మ ఇళ్ల కోసం ప్రత్యేక చొరవ చూపిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు మాజీ కౌన్సిలర్ కృతజ్ఞతలు తెలిపారు.ఇందిరమ్మ ఇళ్లు నాలుగు విడతల్లో ఇంటి నిర్మాణ డబ్బులను లబ్ధి దారులకు చేయించడం జరుగుతుంది అన్నిఆమె తెలియజేశారు.
1%st% 100000 బేస్మెంట్2%nd%.125000 గోడలు 3%rd% 175000 స్లాప్
4%th%.100000 ఫెన్సింగ్
మెత్తం 500000 పూర్తి ఆర్థిక సహాయం ప్రభుత్వం నుండి అందుతుందని లబ్ధిదారులకు మాజీ కౌన్సిలర్ నడికూడ సరిత యాదగిరి యాదవ్ తెలిపారు.

## నాగోల్ లో నేచర్ ఫ్రెష్ మార్ట్ ప్రారంభోత్సవం..



**ప్రజావినికిడి,(నాగోల్): జూన్4,** ఎల్బీనగర్ నియోజకవర్గం నాగోల్ డివిజన్ పరిధిలోని వెంకటరమణ కాలనీలో నిర్వాహకులు రమేష్ చౌహన్,వినయ్, మేఘనలు నూతనంగా ఏర్పాటు చేసిన నేచర్ ఫ్రెష్ మర్ట్ ను ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ ముఖ్యఅతిథిగాజరై నాగోల్ డివిజన్ కార్పొరేటర్ చింతల అరుణ సురేందర్ యాదవ్ తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, సేంద్రీయ పద్ధతులకు ప్రాధాన్యతనిస్తూ పండించిన పదార్థాలను వాడుకోవడం ఆరోగ్యానికి ఎంతో మేలు అన్నారు. ఆర్గానిక్ పద్ధతులతో ఏర్పాటు అయిన తినుబండారాలను, తాజా కూరగాయలు, ఆకుకూరలు, మసాలాలు, విత్తనాలు,పండ్లు, వంటకు సరిపడే అన్నిరకాల ఆహార పదార్థాలు అందుబాటులో ఉంచడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. అదేవిధంగా ఆర్డర్ చేస్తే చాలు ఇంటి వద్దకు ఆరోగ్యకరమైన తాజా వంటకు ఉపయోగపడే అన్ని రకాల పదార్థాలను తెచ్చివ్వడం వంటి సదుపాయం కల్పిస్తుండటం పట్ల ఆయన షాప్ నిర్వాహకులకు అభినందలు శుభాకాంక్షలు తెలియజేశారు. ఎల్లప్పుడూ నాణ్యతా ప్రమాణాలను పాటిస్తూ వినియోగదారుల మన్ననలు చూరగొని మంచి పేరుతెచ్చుకోవాలని సూచించారు.నేచర్ ఫ్రెష్ మార్ట్ యాజమాన్యానికి సిబ్బందికి ఆల్ ది బెస్ట్ చెప్పారు.మార్ట్ నిర్వాహకులు రమేష్ చౌహాన్,వినయ్, మేఘన మాట్లాడుతూ, సేంద్రీయ పద్ధతితో పండించిన పంటలను రైతుల నుండి నేరుగా సేకరించడం వల్ల తమ మార్ట్ కు వచ్చే వినియోదారులకు తాజా పదార్థాలను అందుబాటు ధరలో అందజేసి కోరిన వారికి ఇంటివద్దకే పంపించి వినియోగదారులకు నాణ్యమైన సేవలు అందించి వారి ఆదరాభిమానాలను తప్పక చూరగొనగలమన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ కు కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలియజేశారు.

# రెవెన్యూ సదస్సులు సద్వినియోగం చేసుకోవాలి


## -ఫరూక్ నగర్ తహసిల్దార్ పార్థసారథి..

**ఎలికట్టలో తాసిల్దార్ పార్థసారథి ఆధ్వర్యంలో**

**ప్రారంభమైన రెవెన్యూ సదస్సు..**

**శేరిగూడలో డిప్యూటీ తహసిల్దార్**

**ఆనంద్ సింగ్ ఆధ్వర్యంలో సదస్సు**



**ప్రజావినికిడి,(షాద్ నగర్):** ఫరూక్ నగర్రైతులు ఎదుర్కొంటున్న భూ సమస్యలు పరిష్కారం కోసం గ్రామాల వారీగా రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తున్నట్లు ఫరూక్ నగర్ మండల తహసిల్దార్ పార్థసారథి తెలిపారు.బుధవారం మండలంలోని ఎలికట్టలో ప్రారంభమైన రెవెన్యూ సదస్సు ప్రారంభమైంది. అదేవిధంగా మండలంలోని శేరిగూడ గ్రామంలో డిప్యూటీ తహసిల్దార్ ఆనంద్ సింగ్ ఆధ్వర్యంలో సదస్సు నిర్వహించారు. రైతులు సందేహాలను సదస్సుల ద్వారా సద్వినియోగం చేసుకోవాలని వారు సూచించారు.ఈ సందర్భంగా రైతులకు పలు సూచనలు, సలహాలను చేసారు. డాక్యుమెంట్లు లేనివారు అదేవిధంగా పూర్వం తప్పులు పడిన వాటికి సంబంధించినవి అనేక సమస్యలు ప్రజలు రెవెన్యూ సదస్సులో దృష్టికి తీసుకువస్తున్నారని వారు పేర్కొన్నారు. రైతుల నుండి స్వీకరించిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి గడువులోపుగా పరిష్కరించే విధంగా సదస్సులు కొనసాగుతున్నాయని తెలిపారు.ఏవిధంగా పరిష్కారం చేయాలో ప్రభుత్వ నిబంధనలను అనుసరించి సదస్సులు ఉపయోగపడతాయో వాటి తీరును వివరించారు.ఇప్పటికే కిందిస్థాయి సిబ్బందికి సూచనలు జారీ చేసినట్లు రెవెన్యూ అధికారులు తెలిపారు. భూ సమస్యలపై ఎక్కువగా తప్పుల సవరణలు,విరాసత్ పిటిషన్లు వస్తున్నాయని తెలిపారు.మరికొన్ని భూ సమస్యలకు సంబంధించిన సమస్యలు రెవెన్యూ దృష్టికి తీసుకువస్తున్నారని తహసిల్దార్ పార్థసారథి,డిప్యూటీ తహసిల్దార్ ఆనంద్ సింగ్ లు తెలిపారు. అదేవిధంగా శేరిగూడలో డిప్యూటీ తహసిల్దార్ ఆనంద్ సింగ్ ను కలిసి గ్రామస్తుల సమస్యలకు సంబంధించిన వినతి పత్రాన్ని మండల మాజీ జెడ్పిటిసి పి. వెంకట్రామిరెడ్డి అందజేశారు. మానవతా దృకృథంతో సమస్యలను



నిబంధనలకు అనుగుణంగా పరిష్కరించాలని అన్నారు.ప్రభుత్వం చేపట్టిన రెవెన్యూ సదస్సులు ఉపయోగించుకొని పట్టాదారు,భూ సమస్యలు పరిష్కరించుకోవాలని రైతులకు ఆయన సూచించారు.

# రైతుల మేలు కోసమే 'భూభారతి'

**షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్..**

**లేమామిడి గ్రామంలో రెవెన్యూ సదస్సును నిర్వహించిన ఎమ్మెల్యే**

**తుర్కలపల్లి, లేమామిడి గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణనికి భూమిపూజ.**

**ప్రజావినికిడి,(కేశంపేట్):**

ప్రజల వద్దకే రెవెన్యూ నినాదంతో రైతుల భూ సమస్యలను పరిష్కరించడం ఈ సదస్సుల ప్రధాన లక్ష్యమనీ షాద్ నగర్ ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ చైర్మన్ వీర్లపల్లి శంకర్ అన్నారు. నియోజకవర్గంలోని కేశంపేట మండలం లేమామిడి గ్రామంలో రెవెన్యూ సదస్సును నిర్వహించారు. అదేవిధంగా ఈ గ్రామంతో పాటు తురకలపల్లి గ్రామాల్లో ఇందిరమ్మ గృహ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.అనంతరం ఏర్పాటుచేసిన రెవెన్యూ సదస్సులో ఎమ్మెల్యే శంకర్ మాట్లాడుతూ,గత ప్రభుత్వ అనాలోచిత నిర్ణయాల వల్ల రైతులు ఎదుర్కొంటున్న



సమస్యలను సరిదిద్దడమే ఈ చట్టం ముఖ్య ఉద్దేశం అని ఎమ్మెల్యే శంకర్ వెల్లడించారు.

అదేవిధంగా కేశంపేట మండలం లేమామిడి గ్రామపంచాయతీ తుర్కలపల్లి గ్రామంలో లేమామిడి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణనికి భూమి పూజ చేసిన షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన%శీ%తరం లేమామిడి గ్రామంలో రైతు వేదిక వద్ద నిర్వహించిన రెవెన్యూ సదస్సులో పాల్గొన్న షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్ల పల్లి శంకర్ రైతులతో మాట్లాడారు. సదస్సుకు సంబంధించిన పలు



విషయాలను వారితో పంచుకున్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ బాబర్ అలీ ఖాన్,మాజీ జడ్పీటీసీ విశాల శ్రవణ్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు గూడ వీరశం, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జగదీశ్వర్,తహశీల్దార్ అంజద్ అలీ,నేతలు కృష్ణ రెడ్డి,బాలరాజు గౌడ్,శ్రీధర్ రెడ్డి, శ్రీను నాయక్,రూప్ల నాయక్,భాస్కర్ గౌడ్, కరుణాకర్,పెంటయ్య, అఖిల్,అమీర్,రమేష్, సుదర్శన్,రాములు పర్వతాలు, అంజయ్య,గోపాల్, సరికొండ రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా చైతన్యపురి బిఆర్ఎస్ నాయకులు

# చంద్రశేఖర్ రెడ్డి జన్మదిన వేడుకలు..

**ప్రజావికిడి,(చైతన్యపురి):**

చైతన్యపురి డివిజన్ బిఆర్ఎస్ నాయకులు చంద్రశేఖర్ రెడ్డి జన్మదిన వేడుకలు దిల్సుఖ్నగర్ కమ్యూనిటీ హాల్లో ఎంతో అంగరంగ వైభవంగా జరిగాయి.ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా మాజీ కార్పొరేటర్ జిన్నారం విట్టల్ రెడ్డి,డివిజన్ అధ్యక్షుడు తోట మహేష్ యాదవ్, కొత్తపేట్ మాజీ కార్పొరేటర్ సాగర్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర యువజన నాయకులు శివ ప్రకాష్ పాల్గొని చంద్రశేఖర్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపి నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు. అనంతరం అభిమానులు, కార్యకర్తలు,





శ్రేయోభిలాషులు, కుటుంబ సభ్యుల మధ్య ఆయన కేక్ కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టి ఘనంగా జన్మదిన వేడుకలను నిర్వహించారు. అభిమానులు భారీ గజమాలతో చంద్రశేఖర్ రెడ్డిని సత్కరించి.అనంతరం ప్రజలందరికీ అన్నదానం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు శాలువాలు పూలమాలలతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా అభిమానులు మాట్లాడుతూ, చంద్రశేఖర్ రెడ్డి మరెన్నో ఇలాంటి పుట్టినరోజు వేడుకలు నిర్వహించుకుంటూ జీవితంలో ఉన్నత స్థాయిలో ఉండాలని కోరారు.తదనంతరం చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ,తనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, మహిళలు,యువత, అభిమానులు, కుటుంబ సభ్యులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# భారత దేశ రక్షణకై నిలిచిన మహిళల పోరాట స్ఫూర్తిని గౌరవిద్దాం..

**భారత జాతీయ మహిళా సమఖ్య 71వ వ్యవస్థాపక దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది..**

**మహిళల హక్కులే మానవ హక్కులను చాటుదాం..**

**మహిళా సంఘాల నేతలపై అక్రమ కేసులు ఎత్తివేయాలి..**

**ప్రజా పాలన కాదు పోలీసు రాజ్యం..**

**ప్రేమ్ పావని**

**మహిళా సమాఖ్య సీనియర్ నాయకురాలు..**

**ప్రజావినికిడి,(హైదరాబాద్):**

భారతదేశము నుండి బ్రిటిష్ సామ్రాజవాదాన్ని తరిమి కొట్టడం ప్రజల విముక్తి పోరాటంలో భారత జాతీయ మహిళా సమఖ్య 1954 జూన్ 4వ తేదీన కలకత్తా నగరంలో స్థాపించబడి నేటికీ 71 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సంఘం ఎన్ఎఫ్ఐ డబ్ల్యు అని సీనియర్ నాయకురాలు ప్రేమ్ పావని అన్నారు. బుధవారం రోజున మహిళా సమాఖ్య రాష్ట్ర కార్యాలయం ముందు భారత జాతీయ మహిళా సమఖ్య 71వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా జెండా ఆవిష్కరణ చేసి మాట్లాడుతూ,అరుణ అసపాలి,రేణు చక్రవర్తి,అజారా బేగం, విమల ఫరుఖీ,గీతా ముఖర్జీ లాంటి మహిళా ఉద్యమ నేతల సారధ్యంలో మహిళా సమఖ్య నిర్మాణం చేయబడి



మహిళల విముక్తి కొరకు సమానత్వం కొరకు సాధికారిత కొరకు నిరంతరం క్రియాశీల పోరాటాలని కొనసాగిస్తుందని తెలిపారు.బ్రిటిష్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా సనాతన భావాలకు నిరసనగా ఉద్యమించి అనేక విజయాలు సాధించడం జరిగిందన్నారు. బాల్యవివాహాల రద్దు సతి సహగమన రద్దు వరకట్న నిషేధ చట్టం విద్యా హక్కు చట్టం సమాన పనికి సమాన వేతన చట్టం గృహహింస నిరోధక చట్టం తీసుకురావడంలో అనేక త్యాగాలు చేయడం జరిగిందన్నారు. ప్రతిరోజు మానవ హక్కుల ఉల్లంఘన జరుగుతూనే ఉందని హింస అత్యాచారం నిత్య కృత్యమైనాయని వీటిని అరికట్టడంలో పాలకవర్గాలు వైఫల్యం చెందుతున్నాయని ధ్వజమెత్తారు మహిళలపై జరుగుతున్న హింస అత్యాచారాల్ని అరికట్టి మహిళల హక్కులే మానవ హక్కులను ఎలుగెత్తాలని పేర్కొన్నారు. అనంతరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నేదునూరి జ్యోతి మాట్లాడుతూ, ప్రజాస్వామ్యం లో ప్రజలకు నిరసన తెలియజేసే హక్కు ఉంటుందని కానీ ప్రజా పాలన అని చెప్పుకుంటున్న రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర పాలకులు నిరసన తెలియజేస్తే అక్రమ కేసులు పెట్టి వేధిస్తున్నారని నేదునూరి జ్యోతి ఆవేదన వ్యక్తం చేశారు శాంతియుతంగా ప్రజాస్వామ్యబద్ధంగా నిరసన తెలిపిన మహిళా ఉద్యమకారులపై పెట్టిన కేసులు వెంటనే విరమించుకోవాలని డిమాండ్ చేశారు పార్లమెంటులో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు డీలిమిటేషన్ తో సంబంధం లేకుండా అమలు చేయాలని డిమాండ్ చేసినారు. రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ఎస్.ఛాయా దేవి, ఫైమీద,జె.లక్ష్మి పడాల నళిని మాట్లాడుతూ మిస్ వరల్డ్ 72 అందాల పోటీల్లో పాల్గొన్న సుందరీమణులపై జరిగిన అసభ్యకర విధానంపై న్యాయ విచారణ జరిపి దోషులను శిక్షించాలన్నారు.ఈ పోటీలకు 54 కోట్ల రూపాయలు ఖర్చు చేయడం సామ్రాజ్యవాద విష సంస్కృతి వెచ్చించడానికి బదులు మహిళలు దారిథ్యంతో ఆకలితో అనారోగ్యంతో అణిచివేతతో రక్తహీనతతో బాధపడుతున్న వాటిపై ఖర్చు పెడితే బాగుంటుందన్నారు. ఆపరేషన్ సింధూర్ లో దేశ ప్రతిష్ట ను గౌరవాన్ని నిలపెట్టేంధుకు ఉగ్ర వద చర్యలను మట్టు పెట్టేందుకు యుద్ధ విమానాలతో ప్రాణాలకు తెగించి ఉగ్ర వాద స్తావరాలను ద్వాంసం చేసిన పోరాట ధీర వనితలు సోఫియా ఖురేషు వ్యమిక సింగ్ లను ప్రతి మహిళా ఆదర్శంగా తీసుకోని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.దేశ రక్షణ కోసం శౌర్యా ప్రతాపలను చూపిన మహిళలను గౌరవించుకొందాం అని అన్నారు.ఈ కార్యక్రమంలో గిరిజ కృష్ణ మూర్తి,జి. హైమావతి,మాధవి ప్రమీల నర్సమ్మ, మహాలక్ష్మి,విజయ లక్ష్మి పాల్గొన్నారు.


## ఘనంగా ఎం ఎఫ్ జి డిజిటల్ టెక్ ఇండియా

# ప్రైవేట్ లిమిటెడ్ ప్రారంభోత్సవం..



ప్రజావినికిడి,(నాగోల్):

నాగోల్ డివిజన్ లోని సాయి నగర్ లో రోడ్ నెంబర్ 2లో పోచమ్మ దేవాలయం పక్కన ఎం ఎఫ్ జి డిజిటల్ టెక్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థను ప్రారంభించిన నాగోల్ కార్పొరేటర్ చింతల అరుణ సురేందర్ యాదవ్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభోత్సవం చేశారు.ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో నాగోల్ సి ఐ సూర్య నాయక్, సంస్థ నిర్వాహకులు అదేవిధంగా బిజెపి కార్యకర్తలు తదితరులు ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు.



## చిన్నగారకుంట తండా గ్రామ పంచాయతీ పరిధిలో బొడ్రాయి ప్రతిష్ట



**గరిడేపల్లి: జూన్ 4 ప్రజావినికిడి::** మండల పరిధిలో చిన్నగారకుంట తండా గ్రామ పంచాయతీ పరిధిలో బొడ్రాయి ప్రతిష్టన మహోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొనవారు పురోహితులు మరియు గ్రామ ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## తెలంగాణ పౌరుషం గురించి కవిత మాట్లాడడమా?

### కాళేశ్వరం ఎక్కడ చూసి కట్టారో డాడీకి లెటర్ రాయాలి

### బీజేపీ ఎమ్మెల్యే పైడి రాకేష్‌రెడ్డి ఎద్దేవా

హైదరాబాద్, **జూన్ 4 ప్రజావినికిడి:**అమెరికాలో ఉద్యోగం చేసిన కవితకు తెలంగాణ పౌరుషం ఎక్కడిదని బీజేపీ ఎమ్మెల్యే పైడి రాకేష్‌రెడ్డి ఎద్దేవా చేశారు. తమ లాంటి వారికి తెలంగాణ వాదం నేర్పించింది బీజేపీ అని.. తమకు కాకుండా ఇంకెవరికి తెలంగాణ పౌరుషం ఉంటదని అన్నారు. తమది హిందుగాళ్లు బొందు గాళ్లు అన్న రక్తం కాదని.. కవిత స్టేట్‌మెంట్ ఇచ్చే ముందు స్థాయి చూసుకోవాలని విమర్శించారు. తాజాగా ఎమ్మెల్సీ కవిత చేసిన వ్యాఖ్యలపై ఆయన స్పందించారు. రాహుల్ గాంధీది ఇటలీ రక్తం.. మోడీది హిందువు రక్తం అని సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇటలీ గాంధీ స్థాయి దిగజారి మాట్లాడుతున్నారని.. అమెరికా చెప్తే వినడానికి మాది పాత భారత్ కాదు ఇది కొత్త భారత్ అని తెలిపారు. రాహుల్ టి షర్ట్ వేసుకోవడం మాని తెలివితో మాట్లాడాలని ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్ ధర్నా చౌక్‌లు ఎత్తేసిందని.. కల్వకుంట్ల కుటుంబానికి, కవితకు ధర్నా చౌక్ లో నిలబడే అర్హత లేదన్నారు. కాళేశ్వరానికి అన్ని తానే అని అపర బ్రహ్మ కేసీఆర్ చెప్పుకున్నారు.. అపర బ్రాహ్మ అని చెప్పుకున్న కేసీఆర్‌కు కూతురు కవిత డాడీ డాడీ స్ట్రక్చర్ ఎలా నిర్మించారని మరొక్క లెటర్ రాయాలని బీజేపీ ఎమ్మెల్యే రాకేష్‌రెడ్డి అన్నారు. కేసీఆర్ ఏ కాలేజీలో చదివారు.. ఎక్కడ సివిల్ ఇంజనీరింగ్ చేశారు? ఎన్ని ప్రాజెక్ట్ లు చేశారు? అని ప్రశ్నించారు. తాము ఇప్పటిదాకా ఈడీ ఒక్కదాన్నే చూపించామని.. మీరు చూడాల్సిన డీలు ఇంకా చాలా ఉన్నాయన్నారు. అధికార గణమంతా అందాల భామల చుట్టూ తిరిగారని.. తెలంగాణ రైతులు పండించిన పంట కొనుగోలు పూర్తిగా జరగలేదన్నారు. రైతులు వారి బాధలు చెప్పుకునేందుకు బీజేపీ భరోసాకు క్యూ కట్టారని వెల్లడించారు. సీఎం, మంత్రులు పరిపాలనను గాలికి వదిలి ఢిల్లీలో మకాం వేశారని విమర్శించారు. సీఎం రేవంత్‌రెడ్డి 18 నెలల్లో 45 సార్లు ఢిల్లీకి వెళ్లారన్నారు. భరోసాలో జాబ్ క్యాలెండర్ పై ఫిర్యాదులు వచ్చిందన్నారు.. వర్షాకాలం ముందే వచ్చిన రైతుబంధు రాకపోవడం బాధాకరమని తెలిపారు. మీ కుమ్ములాటలు పక్కన పెట్టి వెంటనే రైతు బంధు విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

-------------------

## టెట్ 2025 పరీక్షల షెడ్యూల్ విడుదల

### 18 నుంచి 30 వరకు ఎగ్జామ్స్

హైదరాబాద్, **జూన్ 4 ప్రజావినికిడి:** ఉపాధ్యాయ అర్హత పరీక్ష టెట్ 2025 పరీక్షల షెడ్యూల్ విడుదలైంది. జూన్ 18 నుంచి 30 వరకు ఎగ్జామ్స్ జరగనున్నాయి. కంప్యూటర్ బేస్డ్ టెస్ట్ (సిబిటీ) పద్ధతిలో ఈ పరీక్షలను నిర్వహిస్తారు. రోజూ రెండు సెషన్లలో ఉ.9 గంటల నుంచి 11:30 గంటల వరకు, మధ్యాహ్నం 2 గంటల నుంచి 4:30 గంటల వరకు పరీక్షలు నిర్వహిస్తారు. జూన్ 9 నుంచి హాల్




టికెట్లు- డౌన్‌లోడ్ చేసుకోవచ్చని విద్యాశాఖ తెలిపింది. ఈసారి -టె-ట్‌కు 1,83,653 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు. పూర్తి ఎగ్జామ్ షెడ్యూల్ కోసం టెట్ వెబ్‌సైట్‌ను సందర్శించాలని సూచించారు.

## మల్లు రవికి మీనాక్షి వార్నింగ్?


హైదరాబాద్ : **జూన్ 4 ప్రజావినికిడి:**




కాంగ్రెస్ ఎంపి మల్లు రవికి ఏఐసిసి వ్యవహారాల ఇన్ చార్జి మీ నాక్షి నటరాజన్ వార్నింగ్ ఇచ్చినట్టుగా తెలిసిం ది. టిపిసిసి క్రమశిక్షణ కమిటీ చైర్మన్‌గా నియమితులైన తర్వాత రెండు రోజుల క్రితం తొలిసారి ఢిల్లీ నుంచి మల్లు రవి నేరుగా గాంధీ భవన్‌కు వచ్చారు. అక్కడ మాజీ చైర్మన్ జి.చిన్నారె డ్డి నుంచి బాధ్యతలు స్వీకరించారు. అనంతరం అక్కడే ఉన్న మీనాక్షిని మర్యాదపూర్వకంగా క లిశారు. అయితే ఢిల్లీ నుంచి వచ్చాక శంషాబా ద్ ఎయిర్‌పోర్ట్ నుంచి ఆయన తన అనుచరుల తో కలిసి భారీ ర్యాలీ తీశారు. అలాగే గాంధీ భ వన్ వద్ద టపాసులు పేల్చి స్వీట్లు పంచిపెట్టా రు. ఈ వ్యవహారాన్ని సీరియస్ గా తీసుకున్న మీనాక్షి నటరాజన్ మల్లురవి తీరు పట్ల తీవ్ర అ సహనం వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది. క్రమశిక్ష ణ కమిటీ చైర్మన్ పదవి వస్తే ఇంత హంగామా అవసరమా?ఎందుకు ఇంత హడావిడి చేశారంటూ మల్లు రవికి మీనాక్షి నటరాజన్ చీవా ట్లు పెట్టినట్లుగా సమాచారం. అలాగే ఇటీవల పార్టీలో చేరిన అచ్చంపేటకు చెందిన ఓ కాం గ్రెస్ నాయకుడికి పదవి ఇవ్వడానికి ఎందుకు లాబీయింగ్ చేశారని భవిష్యత్‌లో ఆయన పార్టీ మారితే ఎవరు బాధ్యత వహిస్తారని నిలదీసినట్లుగా తెలుస్తోంది. దీంతోపాటు అలంపూర్ బిఆర్ఎస్ ఎమ్మెల్యే విజయుడుతో భేటీ కావడంతో స్థానిక కాంగ్రెస్ నాయకులు మీనాక్షికి ఫిర్యాదు చేసినట్టుగా సమాచారం. ఎమ్మెల్యే విజయుడు భేటీ మాజీ ఎమ్మెల్యే సంపత్‌కుమార్ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నట్టుగా తెలిసింది. ఈ నేపథ్యంలోనే ఈ విషయాన్ని ఆయన పిసిసికి ఫిర్యాదు చేసినట్టుగా తెలిసింది. దీంతో మీనాక్షి మల్లు రవిని గట్టిగా హెచ్చరించినట్టుగా సమాచారం. స్థానిక కాంగ్రెస్ నాయకులతో సంప్రదింపులు జరిపిన తరువాతే వేరే పార్టీ వారిని కాంగ్రెస్‌లోకి తీసుకురావాలని ఆమె మల్లు రవికి సూచించినట్టుగా తెలిసింది.

## స్థానిక పోరు చర్చల జోరు,,?

**జూన్ 4 ప్రజావినికిడి:**
స్థానిక స్థలాలకు ఎన్నికలు నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం యోచిస్తుండడంతో రాజకీయ చర్చలు జోరందుకుంటున్నాయి పార్టీల బలబలాలు అభ్యర్థుల ఎంపిక రిజర్వేషన్ల ఖరారు పై స్థానిక నాయకుల్లో ఉత్కంఠ నెలకొంటుంది. మరోవైపు ఎన్నికలను సజావుగా జరిపించేందుకు అధికార యంత్రాంగం కసరత్తు చేస్తోంది. జూలైలో ఎంపీటీసీ జెడ్పిటిసి ఎన్నికలు నిర్వహించాలని ఎన్నికల సంఘం భావిస్తున్నట్లు సమాచారం.?




### వ్యూహ ప్రతి వ్యూహాలు

స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటాలని అధికార పార్టీ వ్యూహాలు రచిస్తోంది. ఏడాదిన్నరలో అమలు చేసిన పథకాలు కాంగ్రెస్ కు ప్రజలు మరోసారి అండగా నిలిచేందుకు ఉపకరిస్తాయని భావిస్తోంది. ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం ఆరోగ్యశ్రీ రైతు భరోసా 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు సన్నరకం దాన్యం కింటాకు రూ 500 బోనస్ ఇందిరమ్మ ఇళ్ల పథకాల వల్ల అనేక మంది లబ్ధి పొందారని లెక్కలు వేస్తోంది. అదే సమయంలో ఆరు గ్యారెంటీల అమలు ప్రభుత్వం వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లి ఓటు బ్యాంకు ను పెంచుకోవాలని బారాస బిజెపి నాయకులు ప్రతి వ్యూహాలు రచిస్తున్నారు.

### ప్రత్యేకాధికారుల పాలన

ప్రస్తుతం రాష్ట్రంలో పంచాయితీ మొదలు జిల్లా పరిషత్ వరకు ప్రత్యేకాధికారుల పాలన సాగుతోంది.




స్థానికంగా తమ సమస్యలను పట్టించుకునే నాధులు కరువయ్యారనే భావన ప్రజల్లో వ్యక్తమవుతోంది. స్థానిక సంస్థల్లో పాలక వర్గాలు లేకపోవడంతో కేంద్ర ప్రభుత్వం నిధులు నిలిపివేసింది. తద్వారా పల్లెలు పట్టణాల అభివృద్ధిపై ప్రభావం పడుతుంది. పారిశుద్ధ్య నిర్వహణకు వినియోగించే ట్రాక్టర్లలో ఇంధనం పోయడానికి డబ్బులు లేని పంచాయతీలు ఉభయ జిల్లాల్లో అనేకం ఉండడం గమనార్హం ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించడం ద్వారా కేంద్రం ఇచ్చే నిధులకు రాష్ట్ర సర్కారు కేటాయింపులు తోడైతే అభివృద్ధి పనులు పట్టాలెక్కుతాయి.

## పాలన చేతగాని కాంగ్రెస్ పార్టీ


### వేములవాడ కోడెల మృతి దారుణం
### ఎర్రగడ్డ ఆస్పత్రిలో ఫుడ్ పాయిజనింగ్
### మాజీమంత్రి హరీష్ రావు విమర్శలు



సిద్దిపేట, **జూన్ 4 ప్రజావినికిడి:)**కాంగ్రెస్ పార్టీకి పాలన చేతగావడం లేదని ఎమ్మెల్యే హరీష్ రావు తీవ్రంగా విమర్శించారు. వేములవాడలో కోడెల మృతి, ఎర్రగడ్డ మానసిక ఆసుపత్రిలో జరిగిన ఫుడ్ పాయిజన్ ఘటనలపై మాజీ మంత్రి హరీష్ రావు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి పరిపాలన చేయడం చేతకావడం లేదని వ్యాఖ్యానించారు. ఎర్రగడ్డ మానసిక రోగులకు తగిన ఆహారం కూడా అందడం లేదని 70 మంది అస్వస్థతకు గురయ్యారని, ఈ విషయంపై ఇప్పటివరకు సీఎం నుంచి ఎలాంటి స్పందన కనిపించలేదని మండిపడ్డారు. వేములవాడలో కోడెల మరణం కొనసాగుతుండగా ప్రభుత్వం స్తంభించినట్లే ఉంది అని వ్యాఖ్యలు చేశారు. అనేక కోడెలు గడ్డి లేక చనిపోతున్నా, ప్రభుత్వం పట్టింపు తీసుకోవడంలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మాకు బాధ్యత అప్పగిస్తే కోడెలను కాపాడుతాం అని స్పష్టత ఇచ్చారు. ఈ మధ్యే మాపై కేసులు పెట్టడం, కమిషన్లు ఏర్పాటు- చేయడం తప్ప అసలు సమస్యలపై ప్రభుత్వాన్ని పట్టించుకోడం లేదని, నిజమైన ప్రజా సమస్యలను వదిలి మిగతా విషయాల్లో బిజీ అయ్యారని తెలిపారు. ఇక రేపటి కేబినెట్ సమావేశంలో రైతు బంధు డబ్బులను వెంటనే విడుదల చేయాలని హరీష్ రావు డిమాండ్ చేశారు. ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని తీవ్రంగా పిలుపునిచ్చారు.

## రెండు దశల్లో జనగణన

**జనగణనతోపాటే కులగణన**
**కేంద్రం ప్రకటన**
**2026 అక్టోబర్‌లో మంచు కురిసే ప్రాంతాల్లో గణన**
**2027లో దేశంలోని ఇతర ప్రాంతాల్లో నిర్వహణ**
**16ఏళ్ల తరువాత తొలిసారిగా జరుగుతున్న జనగణన1881 తరువాత కులగణన చేపట్టడం ఇదే తొలిసారి**




న్యూఢిల్లీ **జూన్ 4 ప్రజావినికిడి:**
కేంద్ర ప్రభుత్వం అత్యంత కీలకమైన దేశ జన గణన బృహత్తర కార్యక్రమ ఆరంభ ప్రకటన వెలువరించింది. భారతదేశ 16వ జ నాభా లెక్కలు (సెన్సస్) ఈసారి కులాల వారి జనాభా లెక్కింపులతో పా టు చేపడుతారని బుధవారం నాటి అధికారిక ప్రకటనలో తెలిపారు. 20 27 జనవరి 1 నుంచి ఈ ప్రక్రియ చేపడుతారని వివరించారు. ఇక ఈ జనగణనకు పేర్ల నమోదు సంబంధిత రెఫరెన్స్ తేదీని 2026 అక్టోబర్ 1గా ఖరారు చేశారు. ప్రపంచంలోనే అత్యధిక జనాభా గల దేశంలో జనగణన అందులోనూ ఈసారి కులాల వారిగా లెక్కింపు అనేది అత్యంత కిలక పరిణామం కానుంది. రెండు దశల్లో ఈ కార్యక్రమం సాగుతుంది. మంచు ఎక్కువగా కురిసే లద్ధాక్ ఇతర ప్రాంతాలలో ఈ జనాభా లెక్కల కార్యక్రమాన్ని 2027 మార్చి 1 నుంచి వేసవి కాల ఆరంభ దశలో చేపడుతారని ప్రకటనలో తెలిపారు. 2011 తరువాత 16 సంవత్సరాలకు ఈ సెన్సస్ జరుగుతుంది. కులగణనకు 30 లక్షలకు పైగా గణాంక కర్తలు ఎన్యూమరేటర్స్ విధుల్లోకి దిగుతారు. వారికి సూపర్‌వైజర్లు కూడా ఉంటారు. దేశంలోని అన్ని ప్రాంతాలకు ఇళ్ల వరకూ వెళ్లి జనాభాలెక్కలకు దిగడం, ఇందులో భాగంగానే ఈసారి కొత్తగా ఎవరెవరు ఏ కులానికి చెందిన వారు? అనే వివరాలను సేకరించడం అత్యంత సంక్లిష్టమైన అత్యంత శ్రమతో కూడిన కార్యక్రమం కానుంది. కులగణన వల్ల కులాలలో ఉన్న సామాజిక ఆర్థిక స్థితిగతుల గురించి విశ్లేషించుకునేందుకు వీలేర్పడుతుందని ప్రభుత్వం పేర్కొంది. జమ్మూ కశ్మీర్‌తో పాటు హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్ వంటి మంచుకురిసే ప్రాంతాల్లోనూ రెండో దశలో సెన్సస్ సాగుతుంది.భారతదేశంలో సమగ్ర కులాల వారి జనాభా లెక్కల ప్రక్రియ బ్రిటిష్ వారి హయాంలో 1881 నుంచి 1931 మధ్యకాలంలో సుదీర్ఘంగా సాగింది. అప్పటికి జనాభా తక్కువనే. ఇక యుపిఎ ప్రభుత్వం 2011లో బలాల వారిగా సామాజిక ఆర్థిక స్థితిగతుల ప్రాతిపదికన కుల గణన 'ఎస్ఇసిసి) ని నిర్వహించింది.అప్పుడు కులాలవారి కీలక సమాచారం సేకరించారు. అయితే తెలియని రాజకీయ కారణాలతో ఈ వివరాలను వెలుగులోకి తీసుకురాలేదు. కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు పెద్ద ఎత్తున దేశంలో కులాల ప్రాతిపదికన జనాభా లెక్కల సేకరణ జరగాల్సిందేనని, అప్పుడే బడుగు వర్గాల ఆర్థిక సామాజిక, రాజకీయ స్థితిగతులు తెలిసి వస్తాయని పేర్కొంటూ వస్తోంది. ఇటీవలే ప్రధాని మోడీ ఈ డిమాండ్‌తో నిమిత్తం లేకుండానే దేశంలో కులాల జనగణన ప్రక్రియ ఉంటుందని ప్రకటించారు.తెలంగాణ, బీహార్‌లో మూడేళ్ల క్రితమే ఈ ప్రక్రియకులాల వారి జనగణన ప్రక్రియను తెలంగాణ రాష్ట్రం, బీహార్‌లలో గత మూడేళ్లలోనే పూర్తి చేశారు. అయితే ఇది జాతీయ దృక్పథ అంశం కావడంతో ఈ సమగ్ర నివేదిక అధికారికంగా వెలుగులోకి రాలేదు. .సెన్సస్ సంబంధిత నోటిఫికేషన్ , రెఫరెన్స్ తేదీలను దాదాపుగా ఈ నెల 16 వ తేదీన వెలువరించే గెజిట్ ద్వారా ప్రకటిస్తారు. 1948 నాటి సెన్సస్ యాక్ట్ సెక్షన్ 3 నిబంధనల పరిధిలో ఈ గెజిట్ విడుదల అవుతుందని అధికార వర్గాలు బుధవారం తెలిపాయి. రాజ్యాంగ నియమావళి ప్రకారం దేశ జనాభా గణన అది ఏ రూపంలో సాగినా పూర్తిగా కేంద్ర ప్రభుత్వ పరిధిలోకి వస్తుంది. సెవెన్త్ షెడ్యూల్‌లోని యూనియన్ లిస్ట్ 69 వ నిబంధన ఈ విషయాన్ని స్పష్టం చేస్తోంది. రాష్ట్రాలు ఇప్పటివరకూ చేపట్టిన రాష్ట్రాలవారి జనగణనలు కేవలం రాజకీయ కోణాలతో , సమాజంలో అపోహలు సందేహాల కల్పనకు ఉద్దేశించినవే అని ఇవి అనధికారికం అని , పారదర్శకత లోపించినవి అని పైగా పలు హెచ్చుతగ్గులతో అసమగ్రరీతిలో సాగించినవే అని కేంద్రం బుధవారంనాటి ప్రకటనలో తెలిపింది. ఈ ఏడాది ఎప్రిల్ 30వ తేదీన ప్రధాని మోడీ అధ్యక్షతన జరిగిన రాజకీయ వ్యవహారాల కేబినెట్ కమిటీ సమావేశంలోనే ఈసారి జనాభా గణనలో కులాల వారి జన గణన ఉంటుందని తెలిపారు. ఈ మేరకు ఈ కమిటీ కీలక నిర్ణయం తీసుకుంది. త్వరలోనే బీహార్, బెంగాల్‌లో జరిగే అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలోనే మోడీ సర్కారు ఈ ప్రక్రియకు దిగిందని కాంగ్రెస్ విమర్శించింది. కుల జనగణన తమ విజయం అని పేర్కొంటోంది. ఇక సామాన్యుడు అయితే ఎటువంటి కులగణన జరిగినా జరగకపోయినా తమ బతుకులు కథ వృథ ఇంతే అని వాపోతున్నాడు.

# ప్రజలు ఆశీర్వదించిన ప్రభుత్వానికి ఏడాది

### రాక్షస పాలనకు చరమగీతంపాడిన రోజు -ఏడాది పూర్తయిన సందర్భంగా మంత్రుల వ్యాఖ్య

అమరావతి,: **జూన్ 4 ప్రజావినికిడి:**
జగన్ రాష్ట్రాన్నిఅప్పుల ఊబిలో ముంచేశారని. ఏడాది క్రితంరాక్షస పాలనకు ప్రజలు చరమగీతం పాడారని పలువురు మంత్రులు అన్నారు. ప్రజలు ఆశీర్వదించి ఏడాది పూర్తయిన సందర్భంగా మంత్రి గొట్టిపాటి రవికుమార్ శుభాకాంక్షలు తెలిపారు. విధ్వంసకారుడి కబంధ హస్తాల నుంచి రాష్ట్రం విముక్తి పొందిన రోజు ఇది అని పేర్కొన్నారు. ఐదేళ్ల విధ్వంసం, నరకయాతనను ప్రజలు ఇంకా మర్చిపోలేదని చెప్పారు. అరాచక శక్తులకు ఒక్క ఛాన్స్ ఇస్తే రాష్ట్రం 30 ఏళ్లు వెనక్కిపోయిందని తెలిపారు. రెట్టింపు సంక్షేమం, అభివృద్ధి చేస్తూ కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. భవిష్యత్తు తరాల కోసం కృషి చేస్తూ ప్రతి హామీని ప్రభుత్వం నెరవేరుస్తోందని వివరించారు. ఈ సందర్భంగా జగన్ పాలనపై మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి విమర్శించారు. అప్పుల వల్లే ఎన్నికల్లో



ఆయన చతికిలపడ్డారని చెప్పారు. రాజధాని నిర్మాణం ఆపేసి.. 3 రాజధానుల నాటకమాడారని ఎద్దేవా చేశారు. ఒక్కరే డిసైడ్ చేసే సైకో డ్రామాగా జగన్ పాలన సాగిందని మండిపడ్డారు. తల్లి, చెల్లిని దూరం పెట్టిన వ్యక్తి.. రాష్ట్రం పట్ల నిజాయతీగా ఉంటారా అని మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి ప్రశ్నించారు. ప్రజలు మెచ్చి.. ప్రజలు తెచ్చుకున్న ప్రభుత్వమిదని మంత్రి అనగాని సత్యప్రసాద్ అన్నారు. ఏడాదిలో కూటమి ప్రభుత్వం ఎన్నో విజయాలు సాధించిందని చెప్పారు.

ఇవన్ని హామీలూ అమలు చేస్తున్న సంక్షేమ ప్రభుత్వం తమదని పేర్కొన్నారు. దెబ్బతిన్న ఏపీ బ్రాండ్‌ను ఏడాదిలోనే తిరిగి నిలబెట్టగలిగామని చెప్పారు. సూపర్ సిక్స్ పథకాలు ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని వివరించారు. సైకో పాలనతో వెనక్కి వెళ్లిన పరిశ్రమలను తిరిగి రప్పిస్తున్నామన్నారు. ఇప్పటికే 6 లక్షల ఉద్యోగాలను కూటమి ప్రభుత్వం కల్పించిందని గుర్తుచేశారు. అన్న క్యాంటీ-న్లు ఏర్పాటు- చేసి ప్రజల ఆకలి తీరుస్తున్నట్లు- తెలిపారు. వైకాపా చేసిన విధ్వంసం నుంచి రాష్ట్రాన్ని వికాసం వైపు నడిపించామని మంత్రి డోలా బాలవీరాంజనేయ స్వామి అన్నారు. ఏడాదిలోనే హామీలన్నీ ఒక్కొక్కటిగా అమలు చేస్తూ ముందుకు సాగుతున్నామన్నారు. రాష్ట్రాభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని చెప్పారు. కూటమి పాలనను నిండు మనసుతో ఆశీర్వదిస్తున్న ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు.

### భారత్‌కు అందని జి-7 సదస్సు ఆహ్వానం

# దౌత్యపరంగా ఇదో పెద్ద దెబ్బే అంటున్న కాంగ్రెస్

న్యూఢిల్లీ: **జూన్ 4 ప్రజావినికిడి:**
అనూహ్యంగా జి-7 సదస్సుకు భారత్‌కు ఆహ్వానం అందలేదు. దీంతో ఈ దఫా ప్రధాని మోడీ సదస్సుకు హాజరు కావడం లేదు. కెనడాలోని పరిస్థితులే ఇ÷-దుకు కారణమన్న వాదనా ఉంది. కెనడాలోని అల్బెర్టాలో ఈ నెల 15 నుంచి 17 వరకు జరగనున్న జీ7 సదస్సుకు భారత్‌కు ఇంకా ఆహ్వానం అందలేదు. దీంతో ఆరేళ్లలో తొలిసారి ఈ సదస్సుకు ప్రధాని మోదీ దూరంగా ఉండనున్నట్లు తెలుస్తోంది. ఈ పరిణామంపై కాంగ్రెస్ విమర్శలు గుప్పించింది. భారత్-పాక్‌ల మధ్య మధ్యవర్తిత్వం చేయడానికి అమెరికాను అనుమతించిన తర్వాత ఇది మరో దౌత్యపరమైన భంగపాటేనని పేర్కొంది.
కెనడాలో జరగనున్న జీ7 సదస్సులో పశ్చిమాసియాలో నెలకొన్న పరిస్థితులు, రష్యా-ఉక్రెయిన్‌ల మధ్య దీర్ఘకాలంగా కొనసాగుతున్న యుద్ధంతో పాటు- ప్రపంచం ఎదుర్కొంటు-న్న సవాళ్లపైనా చర్చించే అవకాశం ఉంది. అయితే, ఈ




సదస్సుకు ప్రధాని మోదీ హాజరయ్యే అవకాశం లేదని సన్నిహిత వర్గాలు పేర్కొంటున్నాయి. ఈ శిఖరాగ్ర సమావేశానికి ప్రధాని మోదీకి ఇంకా ఆహ్వానం పంపలేదని తెలిసింది. ఒకవేళ ఆహ్వానం వచ్చినా.. ప్రస్తుతం ఇరుదేశాల మధ్య నెలకొన్న పరిస్థితుల నేపథ్యంలో ప్రధాని మోదీ అక్కడికి వెళ్లకపోవచ్చనే వాదన ఉంది. దీంతో జీ7లో ప్రధాని మోదీ పాల్గొనకపోవడం ఆరేళ్లలో తొలిసారి అవుతుంది. ఇదే అంశంపై కాంగ్రెస్ విమర్శలు గుప్పించింది. అమెరికా, ఫ్రాన్స్, బ్రిటన్, జపాన్, ఇటలీ, కెనడాతోపాటు- జర్మనీ అధినేతలు జీ7 సదస్సులో పాల్గొననున్నారని, వీరితోపాటు- బ్రెజిల్, మెక్సికో, దక్షిణాఫ్రికా, ఉక్రెయిన్, ఆస్ట్రేలియా దేశాధినేతలకు ఆహ్వానం అందిందని కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ జైరాం రమేశ్ వెల్లడించారు. 2014కు ముందుకు జీ8గా ఉండేదని, నాటి ప్రధాని మన్మోహన్‌కు అప్పట్లో ఆహ్వానం వచ్చేదన్నారు. 2014 తర్వాత ఈ సంప్రదాయం కొనసాగినప్పటికీ.. ఆరేళ్లలో తొలిసారి మన ప్రధానికి ఆహ్వానం అందలేదన్నారు. ఎలా చూసినా.. దౌత్యపరంగా ఇదో భంగపాటేనన్నారు. ఇదిలాఉంటే, జీ7 దేశాల్లో భారత్ లేకున్నప్పటికీ.. నిర్వహణ దేశాల ఆహ్వానం మేరకు మన ప్రధాని ఆ శిఖరాగ్ర సదస్సుల్లో పాల్గొంటు-న్నారు. గతేడాది ఇటలీ వేదికగా జరిగిన సదస్సుకు భారత్‌తోపాటు- ఆఫ్రికా, దక్షిణఅమెరికా, పలు అభివృద్ధి చెందుతున్న దేశాలు పాల్గొన్నాయి. ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కీ కూడా పాల్గొని తన గళాన్ని వినిపించారు.

### ప్రాజెక్టులకు నిధుల సమీకరణకు

# కేంద్రం సానుకూలం

### కేబినేట్ నిర్ణయాలను వెల్లడించిన మంత్రి పార్థసారథి

**ఏడాది పాలనలో అంతా బాగానే పనిచేశారు**
**ప్రజా సమస్యలపరిష్కారమే ఎజెండగా ముందుకు**
**బనకచర్లపై కేంద్రం నుంచి సానుకూల స్పందన**
**15న తిరుపతిలో సినిమా సెలబ్రిటీలతో యోగా**
**సత్ప్రవర్తన కలిగిన ఖైదీల విడుదలకే ఆమోదం.**
**248మంది కానిస్టేబళ్ల ప్రమోషన్లకు ఓకే**
**పోలీసు అకాడమికి అదనంగా 94.45 ఎకరాలు**
**వైఎస్సార్ కడప జిల్లాగా మార్పునకు ఆమోదం**

అమరావతి, **జూన్ 4 ప్రజావినికిడి:** )ఏడాది పరిపాలన అంతా బాగుందని, మంత్రులు మరింత సమర్థంగా పనిచేయాలని సిఎం చంద్రబాబు నాయుడు సూచించారు. ప్రజాసమస్యల పరిష్కారమే అజెండా కావాలని పిలుపునిచ్చారు. మరింత దూకుడు పెంచి ప్రజల్లో మమేకం కావాలని మంత్రులకు దిశానిర్దేశం చేశారు. పోలవరం -బనకచర్లపై కేంద్రం నుంచి సానుకూల స్పందన వస్తోందని, ప్రాజెక్టుకు నిధుల సమీకరణ జరుగుతోందని సీఎం తెలిపారు. ఈ ఏడాది మంత్రులు బాగా పనిచేశారని.. ఇంకా కష్టపడాలని.. ఈ ఏడాది ఏం చేశారనేది ఒకసారి సమీక్ష చేసుకోవాలని సూచించారు. రాబోయే ఏడాదికి ప్లాన్ చేసుకోవాలన్నారు. ఏపీ కేబినెట్ పలు కీలక నిర్ణయాలు తీసుకుంది.. ఏడాది పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా జరిగిన కేబినెట్ సమావేశంలో.. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేష్‌కు మంత్రులందరం అభినందనలు తెలిపామని మంత్రి కొలుసు పార్థసారథి వెల్లడించారు.. కేబినెట్ సమావేశం ముగిసిన తర్వాత.. ఆ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను మీడియాకు పార్థసారథి వివరించారు.. సంక్షేమ కార్యక్రమాలు బాగా చేశామని, కానీ ఏం చేసినా జనాన్ని ఎంపవర్ చేయాలని మంత్రులకు సిఎం తెలిపారు. పోలవరం, బనకచర్ల ప్రాజెక్టులకు కేంద్రం సాయం చేస్తుందన్నారు. కేంద్రం సానుకూలంగా స్పందిస్తోందని.. ఆలస్యం అయితే ప్రతీ ఏడాది వ్యయం పెరుగుతుందని అన్నారు. నిధుల సమీకరణ కూడా జరుగు తోందన్నారు. పోలవరం, బనకచర్లకు కేంద్రం, రాష్ట్రం, ఏషియన్ డెవలప్‌మెంట్ బ్యాంకు, హైబ్రిడ్ అన్యూటీ మోడల్లో కూడా నిధులు వస్తాయని అన్నారు. నదుల అనుసంధానంపై కేంద్రం సానుకూలంగా



ఉందంటూ సీఎం సంతోషం వ్యక్తం చేశారు. పోలవరం, బనకచర్లను చేపట్టి ఎట్టి పరిస్థితుల్లో పూర్తి చేయాలన్నారు. క్వాంటం వ్యాలీని చేయాలని.. 2026 జనవరికి కార్యరూపం తీసుకురావాలని వెల్లడించారు. క్వాంటం వ్యాలీ బిల్డింగ్ డిజైన్స్‌ను డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌కు పంపించాలని అధికారులకు సీఎం ఆదేశించారు. కేబినెట్‌లో యువగళం గురించి మంత్రి లోకేష్ ప్రస్తావిస్తూ.. యువగళం ప్రభుత్వానికి బ్రేక్ త్రూ అని వ్యాఖ్యానించారు. అధికారంలోకి రావడానికి, అధికారాన్ని అనుభవించడానికి యువగళం పాత్ర కూడా ఉందని సీఎం అన్నారు. గత ఏడాది ఇదే రోజు మనం ఊహించని విజయం లభించిందన్నారు. ప్రజలు ఆశయాలకు, అంచనాలకు అనుగుణంగా పని చేయాలని ఈ సందర్భంగా మంత్రులకు సీఎం చంద్రబాబు సూచించారు. ఈ నెల 15న తిరుపతిలో సినిమా సెలబ్రిటీలతో యోగా నిర్వహించాలని తెలిపారు. టూరిజం మంత్రి వెళ్లి సెలబ్రెటీలను ఆహ్వానించాలని.. తాను కూడా కొంత మందికి ఫోన్లు చేసి చెబుతానని సీఎం అన్నారు. 1983లో మహానాడుకు షర్ట్‌లు పసుపునీళ్లలో ముంచుకుని అటెండ్ అయ్యారని.. అప్పటి నుంచి మహానాడు నిర్వహిస్తున్నారన్నారు. వాతావరణం బాగా సహకరించిందని.. ఇది వరకు సమ్మర్‌లో అల్లాడి పోయామన్నారు. కానీ ఇప్పుడు వాతావరణం మంచిగా సహకరించిందని అన్నారు. ఈ సారి మహానాడు బాగా జరిగింది... కార్యకర్తలు కూడా బాగా వచ్చారని కేబినెట్ సమావేశంలో తెలిపారు. ఇకపోతే సీఆర్డీఏ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలకు క్యాబినెట్ ఆమోదం ఇచ్చింది. వివిధ సంస్థలకు చేసిన భూ కేటాయింపులు, రాయతీల కల్పనకు క్యాబినెట్ ఆమోదం తెలిపింది. రక్షితనీటి సరఫరాకు శ్రీకాకుళంలో రూ.5.75 కోట్ల వయబిలిటీ గ్యాప్ ఫండ్‌కు ఆమోదం ఇచ్చింది.
కుప్పంలో రూ.8.22 కోట్లు- వయబిలిటి గ్యాప్‌ఫండ్ విడుదలకు ఆమోదం అభించింది. సత్ప్రవర్తన కలిగిన ఖైదీల విడుదలకే కేబినెట్ ఆమోదం. 1 ఫిబ్రవరి 2025 నాటికి అర్హులైన 17 మంది యావజ్జీవ ఖైదీలకు క్షమాభిక్ష మంజూరు చేస్తూ నిర్ణయం తీసుకున్నారు. 248 మంది కానిస్టేబుళ్లకు పదోన్నతి కల్పించే ప్రతిపాదనకు ఆమోదం ఇచ్చారు. వైఎస్సార్ జిల్లా పేరును వైఎస్సార్ కడప జిల్లాగా మారుస్తూ తెచ్చిన జీవోకు కేబినెట్ ఆమోదం తెలిపింది. పోలీసు అకాడమీకి అదనంగా 94.45 ఎకరాలు ఇచ్చేందుకు కేబినెట్ ఆమోదం ఇచ్చింది. మహిళలు రాత్రిపూట కూడా పనిచేసే చట్టసవరణకు ఆమోదం. రాత్రిపూట పనిచేసే మహిళలకు భద్రత, రవాణా సౌకర్యం కల్పించాలని నిర్ణయించారు. పలు సంస్థలకు భూకేటాయింపులు, హోమ్ శాఖ కు భూ కేటాయింపులు రాయితీల కల్పన పై మంత్రివర్గం ఆమోదం తెలిపిందన్నారు. పరిశ్రమలకు సంబంధించి 2025 చట్టంలో పలు నింబధనల సవరణలకు ఆమోదం లభించింది.. ఏపీ షాప్స్ అండ్ ఎస్టాబిలిష్ మెంట్ బిల్లు 2025 చట్టంలో నింబధనల సవరణలకు ఆమోదముద్ర పడిందన్నారు.. విశాఖపట్నంలో యాత్రి నివాస్ అభివృద్ధి కోసం గత ప్రభుత్వం ఇచ్చిన నిధులకు సంబంధించి ర్యాటి ఫై చేస్తూ కేబినెట్ నిర్ణయం తీసుకుంది.. క్వామ్ టమ్ వ్యాలీకి సంబంధించి స్కూళ్ళు దగ్గర నుంచి యూనివర్సిటీల వరకు ఇన్వాల్వ్ అయ్యేలా చూడడంతో పాటు- 50 ఎకరాల కేటాయిస్తు నిర్మయం తీసుకున్నామని పార్థసారథి వెల్లడించారు. యోగాంధ్ర కార్యక్రమం కోసం మాస్ ర్యాలీలు చేయాలి.. అందరూ పాల్గొనేలా చర్యలకు సంబంధించి కేబినెట్‌లో చర్చించామని అన్నారు. తెలుగు సినిమా సెలెబ్రిటీలు కూడా యోగలో పాల్గొనేందుకు పర్యాటక శాఖా మంత్రి చర్యలు తీసుకుంటారని మంత్రి పార్థసారథి తెలిపారు.. మరోవైపు, ఈ రోజు జరిగిన కేబినెట్ సమావేశానికి ముగ్గురుమంత్రులు హాజరు కాలేక పోయారు. దేవాదాయశాఖా మంత్రి ఆనం రామ నారాయణ రెడ్డి.. రవాణా శాఖా మంత్రి రాం ప్రసాద్ రెడ్డి.. పెట్టు-బడులు మౌలిక సదుపాయాల శాఖా మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి ఈ రోజు జరిగిన కేబినెట్ సమావేశానికి హాజరుకాలేదు.. దీనిపై ముందుగానే సీఎం చంద్రబాబుకు సమాచారం ఇచ్చినట్టుగా తెలుస్తోంది..

# పవన్ కళ్యాణ్‌కు యువగళం పుస్తకం

### నాటి రాక్షస పాలన కళ్లకు కట్టిందన్న డిప్యూటీ సిఎం



అమరావతి,: **జూన్ 4 ప్రజావినికిడి:** యువగళం' పాదయాత్రపై రూపొందించిన పుస్తకాన్ని డిప్యూటీ- సీఎం పవన్‌కల్యాణ్‌కు మంత్రి నారా లోకేశ్ అందజేశారు. క్యాబినెట్ భేటీకి హాజరయ్యేందుకు సచివాలయానికి వచ్చిన పవన్‌ను లోకేశ్ కలిసి అందించారు. ఈ సందర్భంగా పవన్ మాట్లాడుతూ నాటి రాక్షస పాలనపై ప్రజలను చైతన్యం చేయడంలో యువగళం పాదయాత్ర సఫలీకృతమైందన్నారు. నాటి అనుభవాలను కళ్లకు కట్టినట్లుగా పుస్తకరూపంలోకి తేవడంపై లోకేశ్‌ను ప్రశంసించారు. అరాచక పాలన అంతమై నేటికి ఏడాది పూర్తయిందని.. గత ప్రభుత్వ పీడకలను ప్రజలు ఇప్పటికీ మర్చిపోలేదన్నారు. పాదయాత్ర నాటి అనుభవాలను పవన్‌తో లోకేశ్ పంచుకున్నారు. రాష్ట్ర రాజకీయాలను మలుపుతిప్పిన యువగళం పాదయాత్రపై పుస్తకాన్ని (రూపొందించారు. జగన్ రాక్షస పాలనపై సమర శంఖంలా యువగళం అంటూ యువగళం పుస్తకంపై పవన్ ప్రశంసలు కురిపించారు. అలాగే ఇతర మంత్రులకు కూడా మంత్రి లోకేష్ యువగళం పుస్తకాన్ని అందజేశారు. ఈ సందర్భంగా పవన్ మాట్లాడుతూ.. నాటి రాక్షస పాలనపై ప్రజలను చైతన్యవంతం చేయడంలో యువగళం పాదయాత్ర సఫలీకృతం అయ్యిందన్నారు. ఆనాటి అనుభవాలను కళ్ళకి కట్టినట్లు-గా పుస్తక రూపంలో తేవడంపై లోకేష్‌ను ప్రశంసించారు. ఈరోజుకు అరాచక పాలన అంతమై ఏడాది పూర్తయిందని, గత ప్రభుత్వ పాలన పీడకలను ఇప్పటికీ జనం మర్చిపోలేదన్నారు. యువగళం పాదయాత్ర నాటి అనుభవాలను ఈ సందర్భంగా డిప్యూటీ- సీఎం పవన్ కళ్యాణ్‌తో యువనేత లోకేష్ పంచుకున్నారు.

### పాకిస్థాన్ కు ఏడీబీ రూ.6,800 కోట్ల సాయం...

# భారత్ తీవ్ర అభ్యంతరం

న్యూఢిల్లీ: **జూన్ 4 ప్రజావినికిడి:**
అంతర్జాతీయ ద్రవ్య నిధి (ఐఎంఎఫ్) సంస్థ గత నెలలో పాకిస్థాన్‌కు భారీ ఆర్థిక ప్యాకేజీని విడుదల చేసిన నేపథ్యంలో, తాజాగా ఆసియా అభివృద్ధి బ్యాంకు (ఏడీబీ) కూడా సుమారు 800 మిలియన్ డాలర్ల (భారత కరెన్సీలో దాదాపు రూ. 6,800 కోట్లు) ఆర్థిక సహాయాన్ని ఆమోదించడంపై భారతదేశం తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. పొరుగు




దేశానికి అందుతున్న ఈ నిధులు అభివృద్ధి కార్యక్రమాలకు కాకుండా, ఉగ్రవాద కార్యకలాపాలకు, సైనిక వ్యయాలకు మళ్లిస్తున్నారని భారత్ ఆందోళన వ్యక్తం చేస్తోంది.గత నెలలోనే ఐఎంఎఫ్ నుంచి పాకిస్థాన్ ఒక బిలియన్ డాలర్ల (సుమారు రూ. 8,500 కోట్లు) ప్యాకేజీని అందుకుంది. ఆ సమయంలో కూడా భారత్ తన అభ్యంతరాలను స్పష్టంగా తెలియజేసింది. ఇప్పుడు ఏడీబీ కూడా పాకిస్థాన్‌కు ఆర్థిక సహాయం అందించేందుకు ముందుకు రావడంపై భారత్ మరోసారి గళం విప్పింది.భారతదేశం వాదన ప్రకారం, పాకిస్థాన్ ఆర్థిక వ్యవస్థ ప్రమాదకరమైన రీతిలో బలహీనపడుతోంది. 2018లో పాకిస్థాన్ స్థూల దేశీయోత్పత్తి (జీడీపీ)లో పన్నుల ద్వారా వచ్చే ఆదాయం 13 శాతంగా ఉండగా, 2023 నాటికి అది కేవలం 9.2 శాతానికి గణనీయంగా పడిపోయిందని భారత్ గుర్తు చేసింది. ఇదే సమయంలో పాకిస్థాన్ తన రక్షణ వ్యయాన్ని పెంచుకుంటూ పోతోందని, ఇది ఆ దేశ ఆర్థిక దుర్బలత్వానికి అద్దం పడుతోందని పేర్కొంది.ఇలాంటి పరిస్థితుల్లో ఐఎంఎఫ్, ఏడీబీ వంటి అంతర్జాతీయ ఆర్థిక సంస్థల నుంచి పొందుతున్న నిధులను పాకిస్థాన్ ప్రభుత్వం అభివృద్ధి కార్యక్రమాలకు కాకుండా, సైనిక అవసరాలకు, ఉగ్రవాద కార్యకలాపాలకు మళ్లిస్తోందని భారత్ ఆరోపించింది. ఈ నిధుల దుర్వినియోగం జరుగుతోందన్న తమ ఆందోళనలను భారత్ అంతర్జాతీయ వేదికలపై పలుమార్లు వ్యక్తం చేస్తూనే ఉంది. తాజా ఏడీబీ నిర్ణయంతో మరోసారి ఈ అంశం చర్చనీయాంశంగా మారింది.

# ఏడాదిగా వెన్నుపోటు నడుస్తోంది

### ఇచ్చిన హామీలను అమలు చేయని కూటమి

### మాజీమంత్రి విడుదల రజని విమర్శలు

గుంటూరు **జూన్ 4 ప్రజావినికిడి:** ఏడాది పాలనలో ఏమీ చేయకుండా కూటమి ప్రభుత్వం ప్రజలను వెన్నుపోటు-పొడుస్తోందని మాజీ మంత్రి విడదల రజిని మండిపడ్డారు. ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తున్న కూటమి ప్రభుత్వంను వదిలి పెట్టమని, జనాలకు వైసీపీ పార్టీ అండగా ఉందన్నారు. చంద్రబాబు నాయుడు గారు ఎన్నికల ముందు ఎన్నో మోసపూరిత హామీలు ఇచ్చారని.. సూపర్ సిక్స్, సూపర్ సెవెన్ హామీలు అమలు చేయకుండా ప్రజలను మోసం చేశారన్నారు. కూటమి ప్రభుత్వం పలు పథకాలను తుంగలో



తొక్కిందని మాజీ మంత్రి విడదల రజిని పేరొన్నారు. వెన్నుపోటుదినం కార్యక్రమంలో వైసీపీ నాయకురాలు విడదల రజిని మాట్లాడుతూ... 'వైసీపీ ప్రభుత్వం అమలు చేసిన అనేక సంక్షేమ పథకాలను కూటమి ప్రభుత్వం నిర్వీర్యం చేసింది. వృద్ధులు, వితంతువులకు గ్రామాల్లో ఇచ్చే పెన్షన్లను నిలిపివేశారు. తల్లికి వందనం ఊసే లేదు. కూటమి ప్రభుత్వం పలు పథకాలను తుంగలో తొక్కింది. రెడ్ బుక్ రాజ్యాంగంను అమలు చేస్తున్నారు. ఈ ఏడాది కాలంగా వైసీపీ నాయకులపై అక్రమ కేసులు పెట్టారు. ప్రజా సంక్షేమాన్ని విస్మరించి, ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్న ప్రభుత్వ విధానాలపై వైసీపీ పోరాటం కొనసాగుతుంది' అని అన్నారు. ధర్మవరంలో వైసీపీ వెన్నుపోట దినోత్సవం కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ... ఏడాది కాలంలో అన్నీ హామీలు నెరవేర్చిన ప్రభుత్వం ఇది అంటూ వ్యంగంగా కామెంట్స్ చేశారు. 'తల్లికి వందనం, అన్నదాత సుఖీభవా, నిరుద్యోగ భృతి, అన్నీ అందుతున్నాయి. మహిళలు ప్రతి రోజు ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణిస్తున్నారు. ఇది చంద్రబాబు, పవన్ కళ్యాణ్ చేస్తున్న ప్రకటనలు. చంద్రబాబు ప్రతి నెల ఒకటోతేది ఒక టెలీ సీరియల్ ను చూపిస్తారు. ఇంకా ఎన్ని రోజులు ఇలా మోసాలు చేస్తారు. పవన్ కళ్యాణ్ సొంత సినిమా కూడా ఆడించుకోలేపోతున్నాడు. ఆ రోజు మెగాస్టార్ చిరంజీవిని వైఎస్ జగన్ అవమానించారని ప్రచారం చేశారు. ఇది సరికాదు' అని కేతిరెడ్డి అన్నారు.

# ప్రీక్వార్టర్స్‌లో గాయత్రి జోడీ




జకార్త: ఇండోనేసియా ఓపెన్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్‌లో గాయత్రి గోపీచంద్-ట్రీసా జాలీ జోడీ ప్రీ క్వార్టర్స్‌లో ప్రవేశించింది. బుధవారం జరిగిన తొలి రౌండ్‌లో గాయత్రి జంట 21-14, 22-20తో పొలినా-కాంటెమిర్ (ఉక్రెయిన్) ద్వయంపై గెలిచింది. మిక్స్‌డ్ డబుల్స్‌లో సతీష-ఆద్య జోడీ 15-21, 21-16, 21-17తో యి హాంగ్ వీ-నికోల్ గొంజాలెస్ చాన్ (తైపీ) జంటపై నెగ్గింది.

# వైల్డ్‌కార్డ్ సంచలనం

## క్వార్టర్స్‌లో ఆండ్రీవాకు బోయిసన్ షాక్ ఫ్రెంచ్ ఓపెన్ సెమీసకు అల్కారజ్, సినర్



పారిస్: క్లే కోర్టు గ్రాండ్‌స్లామ్‌లో స్థానిక క్రీడాకారిణి లోయిస్ బోయిసన్ సంచలన ప్రదర్శన కనబరచింది. వైల్డ్‌కార్డ్‌తో టోర్నీలో ఆడుతున్న ఈ ఫ్రెంచ్ భామ క్వార్టర్‌ఫైనల్లో అదరగొట్టింది. బుధవారం జరిగిన సింగిల్స్ పోరులో ప్రపంచ 361 ర్యాంకరైన బోయిసన్ 7-6(6), 6-3తో ఆరోసీడ్ మిర్రా ఆండ్రీవా (రష్యా)ను కంగుతినిపించింది. 1989లో మోనికా సెలెస్, జెన్నిఫర్ కాప్రియాటి తర్వాత తన ఆరంభ గ్రాండ్‌స్లామ్ ఈవెంట్‌లో సెమీస్ చేరిన తొలి క్రీడాకారిణిగా 22 ఏళ్ల బోయిసన్ రికార్డు సృష్టించింది. అంతేకాదు.. 1999లో అమేలీ మౌరెస్మో (వింబుల్డన్‌లో) తర్వాత గ్రాండ్‌స్లామ్‌లో సెమీస్ చేరిన పిన్నవయసు ఫ్రెంచ్ క్రీడాకారిణిగానూ ఘనత వహించింది. గురువారం జరిగే సెమీఫైనల్లో రెండోసీడ్ కొకొ గాఫ్ (అమెరికా)తో బోయిసన్ అమీతుమీ తేల్చుకోనుంది. మరో క్వార్టర్‌ఫైనల్లో గాఫ్ 6-7 (8), 6-4, 6-1తో తన దేశానికే చెందిన ఏడో సీడ్ మాడిసన్ కీస్‌ను ఓడించింది. పురుషుల సింగిల్స్‌లో టాప్‌సీడ్ జానిక్ సినర్, రెండో సీడ్ కార్లోస్ అల్కారజ్ సెమీఫైనల్స్‌కు దూసుకెళ్లారు. క్వార్టర్స్‌లో సినర్ 6-1, 7-5, 6-0తో అలెగ్జాండర్ బబ్లిక్ (కజకిస్థాన్)పై, అల్కారజ్ 6-0, 6-1, 6-4తో 12వ సీడ్ టామీ పాల్ (అమెరికా)పై అలవోకగా గెలుపొందారు.

# తొక్కిసలాట, మరణాల తర్వాతా వేడుకలా..

## ఆర్‌సీబీపై విమర్శల వెల్లువ -ప్రణాళికా లోపంవల్లే బీసీసీఐ కార్యదర్శి సైకియా



బెంగళూరు : చిన్నస్వామి స్టేడియం వద్ద జరిగిన తొక్కిసలాటలో పలువురు ఫ్యాన్స్ ప్రాణాలు కోల్పోయి, భారీ సంఖ్యలో గాయపడినా సంబరాలలో పాల్గొన్నదంటూ ఆర్‌సీబీపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఓ పక్క అభిమానులు చనిపోయినా మరో పక్క సన్మానం కొనసాగడమా..అని నెటిజన్లు ధ్వజమెత్తుతున్నారు. 'ఒక పరేడ్. తెలివిహీనులు, పెను విషాదం, బారీకేడ్లు లేకుండా, ప్రణాళిక లేకుండా ఇంత భారీ స్థాయిలో వేడుక నిర్వహించడమా? మూరు?లు మాత్రమే ఇలా చేస్తారు. పాలనా యంత్రాంగం మెదడు మొద్దుబారిపోయిందా' అని ఓ నెటిజన్ దుయ్యబట్టాడు. 'మృతదేహాలు అలా పడి ఉన్నా విజయోత్సవం కొనసాగడం దిగ్భ్రాంతికరం. ఉత్త పుణ్యానికి యువ కన్నడిగులు ప్రాణాలు కోల్పోయారు. అంత అమానవీయంగా ఎలా వ్యవహరించారు? అంత ఉదాసీనంగా ఎలా ఉండిపోయారు ? ఇది క్షమించరానిది. బాధ్యులను నేరస్తులుగా పరిగణించాలి' అని మరో యూజర్ ఏకి పారేశాడు. తొక్కిసలాట నేపథ్యంలో భద్రతా కారణాలు చూపుతూ విధాన సౌధ నుంచి చిన్నస్వామి స్టేడియం వరకు నిర్వహించ తలపెట్టిన విజయోత్సవ పరేడ్‌ను కర్ణాటక ప్రభుత్వం రద్దు చేసింది.

ప్రణాళికా లోపంవల్లే చిన్నస్వామి స్టేడియం వెలుపల తొక్కిసలాట చోటుచేసుకుందని బీసీసీఐ పేర్కొంది. 'ఈ సంఘటన చాలా దురదృష్టకరం. క్రికెట్‌కున్న పాపులారిటీలో ఇది ప్రతికూల కోణం. క్రికెటర్లపట్ల ప్రజలకు ఎంతో క్రేజ్ ఉంది. అందువల్ల ఈ కార్యక్రమాన్ని మెరుగైన ప్రణాళికతో నిర్వహించాల్సింది. మృతుల కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతి. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తున్నా' అని బీసీసీఐ కార్యదర్శి దేవజీత్ సైకియా పేర్కొన్నాడు. 'ఈస్థాయిలో విజయోత్సవాలను నిర్వహిస్తున్నప్పుడు సరైన జాగ్రత్తలు, భద్రతాపరమైన చర్యలు తీసుకోవాలి. ఎక్కడో కొన్ని లోపాలు జరిగాయి. అద్భుతంగా జరిగిన ఐపీఎల్‌కు ఇది విషాద ముగింపు' అని అతడు వ్యాఖ్యానించాడు. ఈ సందర్భంగా..గత ఏడాది టీ20 వరల్డ్ కప్ గెలిచిన టీమిండియాకు ముంబైలో చక్కగా నిర్వహించిన విజయోత్సవాన్ని సైకియా గుర్తు చేశాడు. 'గతంలోనూ ఐపీఎల్ విజయోత్సవాలు జరిగాయి. గత ఏడాది కోల్‌కతా నైట్‌రైడర్స్ కప్ గెలిచినప్పుడు కోల్‌కతాలో సంబరాలు సాఫీగా నిర్వహించారు' అని అన్నాడు.


### అంతా గందరగోళం..

బెంగళూరు: కోహ్లీకి ఉన్న అభిమాన గణాన్ని రాష్ట్ర ప్రభుత్వం, కర్ణాటక క్రికెట్ సంఘం తక్కువగా అంచనా వేయడం ఈ తొక్కిసలాటకు ప్రధాన కారణంగా చెబుతున్నారు. అంచనాలకు అందని రీతిలో దేశ వ్యాప్తంగా విరాట్‌కు ఫ్యాన్స్ ఉన్న విషయం అందరికీ తెలిసిందే.

ప్రేక్షకుల హాజరుపై అంచనా లేకపోవడం: సన్మాన సభకు ఎంత మంది అభిమానులు వస్తారనే విషయంలో అంచనాలే లేకపోవడానికి తోడు ప్రణాళికా లోపం స్పష్టంగా కనిపించింది. స్టేడియం సామర్థ్యం 35వేలు కాగా..రెండు నుంచి మూడు లక్షల మంది ఫ్యాన్స్ పోటెత్తారు.కార్యక్రమ వివరాలపై గందరగోళం: చివరి నిమిషందాకా విజయోత్సవ ర్యాలీ రద్దు గురించి తెలియకపోడంతో అభిమానులు గందరగోళానికి లోనయ్యారు. పరేడ్‌లో ఓపెన్ టాప్ వాహనంలో క్రికెటర్లు స్టేడియంలోకి రావాల్సి ఉంది. కానీ అది రద్దు కావడంతో ఆటగాళ్లు బస్సులో వచ్చారు. దాంతో వారిని చూడాలనే ఆత్రుతతో స్టేడియంలోకి అభిమానులు ఒక్కసారిగా చొచ్చుకు వచ్చారు. దీంతో గేట్లు విరిగిపోయాయి.

డ్రెయిన్ కూలి: పెద్ద సంఖ్యలో ఫ్యాన్స్ ఒక్కసారిగా స్టేడియంలోకి ప్రవేశించడంతో డ్రెయినేజీపై ఉన్న శ్లాబ్ కూలిపోయింది. దాంతో అభిమానులంతా భయాందోళనకు లోనయ్యారు. పైగా ఫ్యాన్స్ చెట్లు, స్టేడియం గేట్లు ఎక్కడంతో గందరగోళం మరింత పెరిగింది. కొద్ది సంఖ్యలో ఉన్న పోలీసులు అభిమానులను నియంత్రించలేక పోయారు.

# పటిదార్‌కు అదిరిపోయే గిఫ్ట్ ఇచ్చిన విరాట్ కోహ్లీ!



17 ఏళ్ల నిరీక్షణ తర్వాత.. ఫైనల్‌గా 18వ సీజన్‌లో ఆర్సీబీ తొలి ఐపీఎల్ ట్రోఫీని గెలిచింది. ఐపీఎల్ 2025లో భాగంగా మంగళవారం పంజాబ్ కింగ్స్‌తో జరిగిన మ్యాచ్‌లో ఆర్సీబీ 6 పరుగుల తేడాతో విజయం సాధించింది. మ్యాచ్ తర్వాత ఆర్సీబీ ఆటగాళ్లు ముఖ్యంగా విరాట్ కోహ్లీ తీవ్ర భావోద్వేగాలకు గురయ్యారు. కోహ్లీ అయితే చివరి ఓవర్‌లో కన్నీళ్లు పెట్టుకున్నాడు. 18 ఏళ్లుకే అదే టీమ్‌కు ఆడుతూ.. 17 ఏళ్లుగా ట్రోఫీ లేదనే విమర్శలు ఎదుర్కొంటూ కూడా ఆర్సీబీలోనే కొనసాగి.. ఇప్పుడు 18వ ఎడిషన్‌లో ట్రోఫీ గెలవడంతో కోహ్లీ చాలా ఎమోషనల్ అయ్యాడు.ఆర్సీబీకి కోహ్లీనే చాలా కాలం కెప్టెన్‌గా ఉన్నాడు, అతనితో పాటు చాలా మంది ఆర్సీబీకి కెప్టెన్సీ చేశారు. కానీ, ఏ ఒక్కరు కూడా ఆర్సీబీకి కప్పు అందించలేకపోయారు. కానీ, ఒక్కడు ఒకే ఒక్కడు.. యంగ్ కెప్టెనగా వచ్చి, కెప్టెన్సీ చేసిన తొలి సీజన్‌లోనే జట్టును అద్భుతంగా నడిపించి.. ఆర్సీబీకి తొలి ఐపీఎల్ ట్రోఫీని అందించాడు. ఆర్సీబీ సాధించిన ఈ విజయంలో కెప్టెన్ రజత్ పటిదార్ కీలక పాత్ర పోషించాడు. అందుకే ఆ జట్టుకు పెద్ద దిక్కైన విరాట్ కోహ్లీ.. తన కలను నిజం చేసిన తన కెప్టెన్‌కు ఒక అరుదైన బహుమతిని ఇచ్చాడు. తన బ్యాట్‌ను తానే స్వయంగా రజత్‌కు ఇచ్చాడు. ఇప్పటి వరకు ఎవరైనా అడిగితేనే తన బ్యాట్‌ను ఇచ్చిన కోహ్లీ.. తొలిసారి తానే స్వయంగా పటిదార్‌కు తన బ్యాట్‌ను గిఫ్ట్‌గా ఇచ్చాడు. కోహ్లీ ఇచ్చిన సర్‌ప్రైజ్ గిఫ్ట్‌కు రజత్ ఫిదా అయిపోయాడు. కోహ్లీ బ్యాట్‌ను ముద్దాడుతూ.. తన సంతోషాన్ని వ్యక్తం చేశాడు. ప్రస్తుతం సోషల్ మీడియా మొత్తం ఆర్సీబీ సెలబ్రేషన్స్‌తో నిండిపోయింది. ఇప్పుడు అందులో కోహ్లీ రజత్‌కు బ్యా గిఫ్ట్‌కు ఇచ్చిన వీడియో కూడా చేరిపోయింది.

# చరిత్ర సృష్టించిన కృనాల్ పాండ్యా!

రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు(ఆర్‌సీబీ) స్టార్ ఆల్‌రౌండర్ కృనాల్ పాండ్యా చరిత్ర సృష్టించాడు. 18 ఏళ్ల ఐపీఎల్ చరిత్రలో ఫైనల్స్‌లో రెండు సార్లు ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు అందుకున్న ఏకైక ప్లేయర్‌గా నిలిచాడు. మరే ఆటగాడు ఈ ఫీట్ సాధించలేదు. ఐపీఎల్ 2025 సీజన్‌లో భాగంగా పంజాబ్ కింగ్స్‌తో మంగళవారం జరిగిన ఫైనల్లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు(ఆర్‌సీబీ) 6 వికెట్ల తేడాతో గెలుపొందింది. ఈ విజయంతో 18 ఏళ్ల టైటిల్ నిరీక్షణకు తెరదించింది. ఈ కీలక ఫైనల్లో కృనాల్ పాండ్యా (2/17) అసాధారణ బౌలింగ్ ప్రదర్శనతో ఆర్‌సీబీ విజయంలో కీలక పాత్ర పోషించాడు. దాంతో అతనికి ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు దక్కింది. కృనాల్ పాండ్యాకు ఇది నాలుగో ఐపీఎల్ టైటిల్. గతంలో అతను ముంబై ఇండియన్స్ తరఫున మూడు టైటిల్స్ అందుకున్నాడు. 2017, 2019 సీజన్లతో పాటు 2020 సీజన్లలో ముంబై తరఫున కృనాల్ పాండ్యా టైటిల్ అందుకున్నాడు. ఐపీఎల్ 2017 ఫైనల్లో కృనాల్ పాండ్యా(38 బంతుల్లో 47) అసాధారణ బ్యాటింగ్‌తో ముంబై ఇండియన్స్ విజయంలో కీలక పాత్ర పోషించాడు. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలిచాడు. 18 ఏళ్ల ఐపీఎల్ చరిత్రలోనే మరే ఆటగాడు కూడా రెండు ఫైనల్స్‌లో ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అందుకోలేదు.



# అగ్రస్థానంలో హంపి

స్టావంజర్ (నార్వే): కోనేరు హంపి ఎనిమిదో రౌండ్‌లో విజయం సాధించి నార్వే చెస్‌లో అగ్రస్థానానికి చేరుకుంది. 8వ రౌండ్‌లో సరసాడాట్ ఖాడెమ్ అల్ షరీహ్ (ఇరాన్)పై నెగ్గిన హంపి.. ప్రస్తుతం 13.5 పాయింట్లతో ప్రథమ స్థానానికి చేరుకుంది. వెన్‌జున్ (చైనా)ను ఓడించిన వైశాలి 9.5 పాయింట్లతో ఐదో స్థానంలో నిలిచింది. పురుషుల్లో కరువానా (అమెరికా)కు చెక్ చెప్పిన అర్జున్ 10.5 పాయింట్లతో ఐదో స్థానంలో ఉన్నాడు. కార్ల్‌సన్‌పై వీ యి (చైనా) గెలిచాడు. గుకేష్, నకమురా చేతిలో ఓడాడు. కురువానా (12.5) టాప్‌లో, కార్ల్‌సన్ (12) ద్వితీయ స్థానంలో, నకమురా, గుకేష్ చెరో 11.5 పాయింట్లతో 3, 4స్థానాల్లో కొనసాగుతున్నారు.

# నిశ్చితార్థం చేసుకున్న కుల్దీప్ యాదవ్



టీమ్‌ఇండియా స్పిన్నర్ కుల్దీప్ యాదవ్ త్వరలో ఓ ఇంటివాడు కానున్నాడు. బుధవారం తన చిన్ననాటి మిత్రురాలు వన్షికతో కుల్దీప్ ఎంగేజ్మెంట్ జరిగింది. లఖ్?నవూలోని ఓ ప్రైవేట్ హెూటల్?లో ఈ ఈవెంట్ జరిగింది. కుటుంబ సభ్యులు, అతికొద్ది మంది సన్నిహితుల సమక్షంలో ఉంగరాలు మార్చుకున్నారు.కాగా, ఈ వేడుకకు ఆల్?రౌండర్ రింకూ సింగ్ కూడా హాజరయ్యాడు. దీనికి సంబంధించిన ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్?గా మారాయి. అతడికి క్రికెటర్లు, సెలబ్రిటీలు, ఫ్యాన్స్ శు భాకాంక్షలు తెలుపుతున్నారు. కాన్పూర్?కు చెందిన వన్షిక, కుల్దీప్?కు చిన్నానాటి మిత్రురాలు అని తెలిసింది. ఈమె గురించి మరిన్ని వివరాలు తెలియాల్సి ఉన్నాయి.

# 15 ఏళ్లు పూర్తి చేసుకున్న వేదం

## నాటి జ్ఞాపకాలు గుర్తు చేసుకున్న అల్లు అర్జున్



అల్లు అర్జున్ కెరీర్ ను మలుపుతిప్పిన చిత్రాలలో 'వేదం' ఒక్కటి. క్రిష్ దర్శకత్వంలో వచ్చిన ఈ చిత్రం 2010 జూన్ 4న ప్రేక్షకుల ముందుకు వచ్చి బాక్సాఫీస్ వద్ద మంచి విజయాన్ని నమోదు చేసుకుంది. అల్లు అర్జున్ తో పాటుగా మంచు మనోజ్, అనుష్క, లేఖా వాషింగ్టన్ ప్రధాన పాత్రలు పోషించగా ప్రతి ఒక్కరి నటనకు మంచి మార్కులు పడ్డాయి. ముఖ్యంగా అప్పటికే స్టార్ హీరోయిన్ గా కొనసాగుతున్న అనుష్క ఈ మూవీ వేశ్య పాత్రలో కనిపించడం కోసం పెద్ద రిస్క్ చేసింది. తమిళంలోను రీమేక్ చేశారు. అయితే తాజాగా ఈ సినిమా వచ్చి నేటికి 15 ఏండ్లు పూర్తి చేసుకుంది. ఈ సందర్భంగా సినిమాను గుర్తు చేసుకుంటూ అల్లు అర్జున్ ఎమోషనల్ పోస్ట్ పెట్టాడు. వేదం' మూవీ నా కెరీర్‌లో ఒక విభిన్నమైన చిత్రం. ఈ సినిమాను ఎంతో నిజాయితీగా తీసినందుకు దర్శకుడు క్రిష్ జాగర్లమూడికి నా కృతజ్ఞతలు. అలాగే నాతో పాటు– నటించిన అనుష్క శెట్టి, మంచు మనోజ్, మనోజ్ బాజ్‌పాయ్‌తో పాటు– ఇతర నటీనటులతో కలిసి పని చేయడం ఎంతో ప్రత్యేకం. ఈ సినిమాను నిర్మించిన శోబు యార్లగడ్డ, ప్రసాద్ దేవినేనికి, సంగీతం అందించిన ఎం.ఎం. కీరవాణికి, ఇంకా చిత్రబృందం మొత్తానికి నా హృదయపూర్వక ధన్యవాదాలు . చివరగా, ఈ సినిమాను ఆదరించి, ఎప్పటికీ నిలిచిపోయే చిత్రంగా మార్చిన అభిమానులందరికీ కృతజ్ఞతలు' అని తెలిపారు అల్లు అర్జున్. అలాగే ఈ మూవీ టైం ఫోటోలు కూడా పంచుకున్నాడు.

# 'పాడేరు 12వ మైలు' జూన్ 6న థియేటర్స్ లో గ్రాండ్ రిలీజ్..

## ట్రైలర్ ను విడుదల చేసిన'నటకిరీటి' 'రాజేంద్రప్రసాద్'..!!



**ప్రజావినికిడి,(హైదరాబాద్):**
ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం పాడేరు శ్రీ మోదకొండమ్మ తల్లి ఆశీసులతో సాయి లక్ష్మీ గణపతి మూవీ క్రియేషన్స్ బ్యానర్ పై సత్యం రాజేష్,శ్రవణ్, కాలకేయ ప్రభాకర్ ప్రధాన పాత్రల్లో ఎన్.కె దర్శకత్వంలో గ్రంధి త్రినాధ్ ప్రొడ్యూసర్ గా లోతేటి కృష్ణ కో ప్రొడ్యూసర్ గా సుహాన హీరోయిన్ గా నటిస్తోన్న చిత్రం 'పాడేరు 12వ మైలు' అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకున్న ఈ చిత్రం జూన్ 6న థియేటర్స్ లో గ్రాండ్ గా విడుదల కాబోతోంది.తాజాగా ఈ చిత్ర ట్రైలర్ ను నటకిరీటి రాజేంద్రప్రసాద్ విడుదల చేశారు.

ఈ సందర్భంగా రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ,
పాడేరు 12వ మైలు సినిమా ట్రైలర్ చాలా చక్కగా ఉంది,సినిమా కూడా అందరిని అలరిస్తుందని ఆశిస్తున్నాను,డైరెక్టర్ ఎన్.కె అలాగే నిర్మాత గ్రంధి త్రినాధ్ కు మంచి పేరు రావాలని, ఇలాంటి మరిన్ని కొత్త కాన్సెప్ట్ సినిమాలు రావాలని కోరుకుంటున్నాను, జూన్ 6న అందరూ ఈ సినిమాను థియేటర్స్ లో చూసి ఆనందించాలని అన్నారు.

ఈ సందర్భంగా డైరెక్టర్ ఎన్.కె మాట్లాడుతూ,
నా స్నేహితుడు త్రినాధ్ నిర్మాతగా నేను డైరెక్టర్ గా మీ ముందుకు పాడేరు 12వ మైలు సినిమాతో వస్తున్నాను.జూన్ 6 న ప్రపంచవ్యాప్తంగా థియేటర్స్ లో విడుదల కానుంది. సత్యం రాజేష్, ప్రభాకర్,శ్రవణ్ అందరూ నాకు బాగా సపోర్ట్ చేశారు. ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం శ్రీ మొదకొండమ్మ తల్లి ఆశీస్సులతో ఈ సినిమాను ముందుకు తీసుకొని వెళుతున్నాము. పొలిమేర,పొలిమేర 2 తరువాత సత్యం రాజేష్ నటించిన పాడేరు 12వ మైలు సినిమా సస్పెంస్ అండ్ లవ్ ఎలిమెంట్స్ తో రాబోతోంది, మాకు సపోర్ట్ చేస్తున్న అందరికి కృతజ్ఞతలు. ఈ సినిమా మీ అందరికి నచ్చుతుందని నమ్ముతున్నాను అన్నారు.

నిర్మాత గ్రంధి త్రినాధ్ మాట్లాడుతూ,
పాడేరు 12వ మైలు సినిమా బాగ వచ్చింది, డైరెక్టర్,యాక్టర్స్ అందరూ బాగా సపోర్ట్ చెయ్యడంతోనే మా సినిమా ఇంత కలర్ ఫుల్ గా ఉంది,శ్రీ పాడేరు మొదకొండమ్మ తల్లి బ్లెస్సింగ్స్ మా పై ఎప్పుడూ ఇలానే ఉండాలని,ప్రేక్షకులు, మీడియా వారు మా సినిమాను తప్పకుండా పాజిటీవ్ గా రిసీవ్ చేసుకుంటారనే నమ్మకం ఉంది, ఇదివరకు మేము విడుదల చేసిన టీజర్, సాంగ్స్ కు మంచి రెస్పాన్స్ లభించింది, సినిమా కూడా నచ్చుతుందని నమ్మకంగా ఉందన్నారు.

ఈ చిత్రానికి ఎడిటర్ శివ శర్వాని అలాగే సినిమాటోగ్రఫీ జి. అమర్ అందిస్తున్నారు. ఈ మూవీ చిత్ర టైటిల్ మరియు ఫస్ట్ లుక్ త్వరలో విడుదల కానున్నాయి.గడ్డం నవీన్,షేకింగ్ శేషు, ముకేష్ గుప్త, కె.ఏ.పాల్ రాము, సూర్య,సమీర్, చిట్టిబాబు,మురళి తదితరులు ఈ సినిమాలో ముఖ్య పాత్రల్లో నటించారు.

హైదరాబాద్,వైజాగ్ మరియు పాడేరు లో అధిక భాగం షూటింగ్ జరుపుకున్న ఈ సినిమాకు పీఆర్ నేపథ్య సంగీతం అందించారు.నభ మాస్టర్ ఫైట్స్,కళాదర్ నృత్యాలు ఈ సినిమాకు అదనపు ఆకర్షణ కానున్నాయి.




# సిద్ధూ జొన్నలగడ్డ పెద్ద మనసు

## పారితోషికంలో సగం రిటర్న్



సిద్దు జొన్నలగడ్డ పెద్ద మనసు చాటుకున్నాడు. ఇచ్చిన పారితోషికంలో సగం తిరిగి ఇచ్చేసి నిర్మాతను ఆదుకున్నాడు. 'బొమ్మరిల్లు' భాస్కర్ దర్శకత్వంలో, సిద్దు జొన్నలగడ్డ హీరోగా వచ్చిన చిత్రం 'జాక్'. 'డీజే టిల్లు', 'టిల్లు స్క్వేర్' వంటి వరుస హిట్స్ తర్వాత సిద్ధూ నటించిన ఈ మూవీ, ప్రేక్షకుల అంచనాలను తలకిందులు చేస్తూ అనూహ్యంగా ఊహించని విద్ధంగా ఫ్లాప్ అయ్యింది. నైజాం తో పాటు– కొన్ని ఏరియాల్లో డిస్ట్రిబ్యూటర్లు చాలా లాస్ అయ్యారు. ఈ నేపథ్యంలో నిర్మాతను ఆదుకోవడానికి హీరో ముందుకు వచ్చారు. జాక్' సినిమాకు గాను సిద్దు జొన్నలగడ్డ ఎనిమిది కోట్ల రూపాయల పారితోషికం అందుకోగా, తాజా సమాచారం ప్రకారం తన పారితోషికం నుంచి సగం, అంటే 4 కోట్ల రూపాయలు నిర్మాతకు తిరిగి ఇచ్చి, తన పెద్ద మనసును చాటు–కున్నాడు. ఈ చర్య సినీ పరిశ్రమలో అరుదైన, ఆదర్శనీయమైన ఉదాహరణగా నిలిచింది. సిద్దు ఈ విధమైన బాధ్యతాయుతమైన, నీతిగల నిర్ణయంపై.. నెటిజన్లు, సినీ ప్రముఖులు, అభిమానులు అందరూ ఆశ్చర్యపోయి, అతని మంచితనాన్ని ఆకాశాని కెత్తేస్తున్నారు. సోషల్ మీడియాలో సిద్దు గురించి ప్రశంసలు కురుస్తున్నాయి. 'సిద్దు లాంటి నటు–లు నిర్మాతలకు అండగా నిలిస్తే, సినీ పరిశ్రమ మరింత విజయవంతమవుతుంది' అని అభిమానులు, విశ్లేషకులు కామెంట్స్ చేస్తున్నారు. ఈ చర్య సిద్దు జొన్నలగడ్డను కేవలం ఒక నటు–డిగా కాక, ఒక బాధ్యతాయుతమైన వ్యక్తిగా, సినీ పరిశ్రమకు ఆదర్శంగా నిలిపింది.

# అందానికి నిర్వచనం ఆషికా రంగనాథ్!



తెలుగు తెరపైకి చాలామంది అందమైన కథానాయికలు వచ్చారు .. అలరించారు. అందం విషయంలో .. ఆకర్షణ విషయంలో ఒకరితో ఒకరిని పోల్చలేం. విశాలమైన కళ్లతో ఒకరు .. చక్కని చిరునవ్వుతో మరొకరు .. ఆకర్షణీయమైన రూపంతో ఇంకొకరు .. ఇలా ఒక్కొక్కరూ ఒక్కో విశేషంతో ఆడియన్స్ ను ఆకట్టుకుంటూ వచ్చారు. అలా నాజూకుదనం వైపు నుంచి ఆకట్టుకున్న కథానాయికగా ఆషికా రంగనాథ్ కనిపిస్తుంది.'అమిగోస్' సినిమాతో ఆషికా రంగనాథ్ తెలుగు ప్రేక్షకులకు పరిచయమైంది. పాలరాతి శిల్పం లాంటి ఈ బ్యూటీని చూసిన మరుక్షణమే కుర్రాళ్లంతా ఆమె అభిమానులుగా మారిపోయారు. అందానికి నిర్వచనం ఆమెనే అని ఫిక్స్ అయ్యారు. 'నా సామిరంగ' సినిమాతో ఆమెకి భారీ విజయాన్ని కట్టబెట్టారు. 'విశ్వంభర'లో ఆమె పాత్ర ఎలా ఉండనుందా? ఆమె ఎలా కనిపించనుందా? అనే ఒక కుతూహలంతో వెయిట్ చేస్తున్నారు. ఈ నేపథ్యంలోనే ఆమె రవితేజ సరసన మెరవనున్నట్టుగా ఒక టాక్ వినిపిస్తోంది.రవితేజ – కిశోర్ తిరుమల కాంబినేషన్లో ఒక సినిమా రూపొందనుంది. ప్రస్తుతం ఈ ప్రాజెక్టుకి సంబంధించిన సన్నాహాలు జరుగుతున్నాయి. ఈ సినిమాలో ఇద్దరు కథానాయికల అవసరం ఉందట. అందువలన ఆషికా రంగనాథ్ .. కేతిక శర్మలను ఎంపిక చేసినట్టుగా చెబుతున్నారు. ఈ సినిమాకి 'అనార్కలి' అనే టైటిల్ ను పరిశీలిస్తున్నారట. ఈ సినిమాతో మరో పెద్ద ప్రాజెక్టు ఆషికా ఖాతాలో చేరిపోయినట్టే

# దేవిక అండ్ దానీ ఫ్యామిలీ వెబ్ సీరిస్ పవర్‌పుల్ రోల్‌లో రీతూవర్మ

టాలీవుడ్‌లో అనతి కాలంలోనే మంచి గుర్తింపు తెచ్చుకున్న హీరోయిన్ రీతూ వర్మ. రీసెంట్ గా 'మజాకా' మూవీతో మంచి హిట్ అందుకున్న ఈ అమ్మడు ప్రజంట్ 'దేవిక అండ్ దానీ' అనే వెబ్ సిరీస్‌తో రాబోతుంది. ఇది ఆమె నటించిన తొలి వెబ్ సిరీస్. దర్శకుడు బి.కిశోర్ రూపొందించగా, సుధాకర్ చాగంటి నిర్మాతగా వ్యవహరించారు. సూర్య వశిష్ట, శివ కందుకూరి, సుబ్బరాజు తదితరులు ముఖ్య పాత్రలు పోషించిన ఈ వెబ్‌సిరీస్, ఈ నెల 6న ప్రముఖ ఓటీటీ– వేదిక జియో హాట్ స్టార్ లో విడుదల కానుంది. ఈ క్రమంలో తాజాగా మీడియా సమావేశం అయ్యారు మూవీ టీమ్ ఈ సందర్భంగా రీతూ వర్మ మాట్లాడుతూ.. 'ఇలాంటి కాన్సెప్ట్‌తో సిరీస్ చేయాలని నేనెప్పటి నుంచో అనుకుంటు–న్నా. ఈ క్రమంలోనే 'దేవిక అండ్ డానీ' లాంటి నిజాయితీతో కూడిన కథ నా దగ్గరకు వచ్చింది. ఇందులో నటించడం నా అదృష్టంగా భావిస్తున్నా. దర్శకుడు కిశోర్ దీన్ని అద్భుతంగా తెరకెక్కించారు. సాధారణంగా ఊర్లో ఉండే అమ్మాయిల్ని.. ఈ పని చేయి, ఆ పని చేయకని ఆంక్షలు పెడుతుంటారు. అలాంటి వాళ్ళు బయటకు వెళ్తే ఎలా మారతారనే విషయాన్ని ఈ సిరీస్‌ల్లో చక్కగా చూపించారు. చాలా మంది అమ్మాయిలను చుట్టు–పక్కల ఉండేవాళ్లు.. నువ్వు ఏం చేయలేవు. సాధించలేవు అని నిరుత్సాహ పరుస్తున్నారు. అలాంటి అమ్మాయిలకు ఈ 'దేవిక అండ్ డానీ' వెబ్‌సిరీస్ ఓ నమ్మకాన్ని ఇస్తుంది' అని రీతూ తెలిపింది.

# సలార్ డైరెక్టర్ ప్రశాంత్ నీల్ బర్త్‌డే విషెస్ చెప్పిన ఎన్టీఆర్, ప్రభాస్

తొలి సినిమాతోనే తన ప్రత్యేకతను చాటుకొని కేజీఎఫ్‌తో ప్రపంచస్థాయిలో గుర్తింపు తెచ్చుకున్నారు దర్శకుడు ప్రశాంత్ నీల్. 'సలార్'తో తన టాలెంట్‌తో అంతర్జాతీయంగా ప్రశంసలు అందుకున్నారు. జూన్ 4న ఆయన పుట్టినరోజు సందర్భంగా ఎన్టీఆర్ , ప్రభాస్‌లు విషెస్ చెప్పారు. మీ మాటల కంటే.. మీ విజన్ ఎక్కువగా మాట్లాడుతుంది. తెరపై మీ మ్యాజిక్ చూసేందుకు సిద్ధంగా ఉన్నాం' అని ఎన్టీఆర్ శుభాకాంక్షలు తెలిపారు. ఇక ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో 'సలార్'తో సూపర్ హిట్‌ను అందుకున్న ప్రభాస్ కూడా విషెస్ చెప్పారు. హ్యాపీ బర్త్‌డే మై సలార్. సలార్ పార్ట్2లో మరింత విధ్వంసం చేయడానికి ఎదురుచూస్తున్నా. లవ్యూ అని తన ఇన్‌స్టాలో పోస్ట్ పెట్టారు. నిర్మాణ సంస్థలు కూడా ప్రశాంత్ నీల్ ఫొటోలు షేర్ చేస్తూ విషెస్ చెబుతున్నాయి. ప్రస్తుతం ఎన్టీఆర్‌తో తీయనున్న సినిమాతో ప్రశాంత్ నీల్ బిజీగా ఉన్నారు. పీరియాడిక్ యాక్షన్ డ్రామాగా ముస్తాబవుతున్న ఈ చిత్రం వచ్చే ఏడాది జూన్ 25న ప్రేక్షకుల ముందుకురానుంది. దీని తర్వాత 'సలార్ 2' పనులు ప్రారంభించే అవకాశం కనిపిస్తోంది. ఇక 18 ఏళ్ల తర్వాత రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు కప్పు గెలవడంపై ప్రశాంత్ నీల్ భావోద్వేగానికి గురయ్యారు. ఆనందంతో ఎగిరి గంతేశాడు. ఈ వీడియోను ఆయన సతీమణి లికితా రెడ్డి ఇన్‌స్టాలో షేర్ చేస్తూ.. 'క్రేజియెస్ట్ క్రికెట్ ఫ్యాన్‌కు ఇది పర్‌ఫెక్ట్ బర్త్‌డే గిఫ్ట్' అంటూ రాసుకొచ్చారు.



# ఇంకెప్పుడూ ఇలా మాట్లాడను

## : నటుడు రాజేంద్రప్రసాద్

ఒకటి రెండు రోజులుగా అటు ఇండస్ట్రీలోను .. ఇటు బయట కూడా రాజేంద్రప్రసాద్ గురించిన చర్చ నడుస్తోంది. మొన్న జరిగిన ఒక ఈవెంట్ లో రాజేంద్రప్రసాద్ మాట్లాడిన తీరే అందుకు కారణం. ఆ ఈవెంటులో ఆయన ఒక వైపున రోజాపై .. మరో వైపున మురళీ మోహన్ పై .. ఇంకొక వైపున అలీపై నోరుపారేసుకోవడమే అందుకు కారణం.ఈ విషయంపై అలీ సున్నితంగానే స్పందించినా, చాలామంది రాజేంద్రప్రసాద్ తీరును తప్పుబట్టారు. ఇటీవల కాలంలో రాజేంద్ర ప్రసాద్ ఇలా నోరు పారేసుకోవడం ఎక్కువైపోయిందంటూ అసహనాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ఆయన సుమన్ టీవీతో మాట్లాడారు."నా మాట తీరును 'అలీ' సీరియస్ గా తీసుకోలేదు .. ఈ విషయాన్ని పెద్దది చేయవద్దని అతను చెప్పాడు కూడా. కానీ ఎవరో ఏదో ఉద్దేశంతో ఈ విషయాన్ని పెద్దది చేయాలనుకుంటే దానికి మనం చేయగలిగింది కూడా ఏమీ లేదు. ఇక్కడ మేమంతా ఒకరికొకరం ఎంతో ప్రేమతో ఉంటాము. ఆ మాత్రం సెంటిమెంట్స్ లేకపోతే మేము కలిసి ఇంతదూరం ప్రయాణం చేసే వాళ్లం కాదు గదా. అలీ మళ్లీ నాకు కాల్ చేసి .. జరిగింది మరిచిపొమ్మని చెప్పాడు. ఏదేమైనా జరిగినదానికి నేను చాలా హర్ట్ అయ్యాను" అని అన్నారు. "జీవితంలో ఇంకెప్పుడూ కూడా ఎవరినీ 'నువ్వు' అని సంభోదించను. ఇకపై ఎవరినైనా 'మీరు' అనే పిలుస్తాను. అలా పిలవడం నేను ఎన్టీఆర్ గారి దగ్గరే నేర్చుకున్నాను. నేను మాట ఇస్తున్నాను .. ఈ క్షణం నుంచి నా చివరి శ్వాస వరకూ అందరినీ 'మీరు' అనే పిలుస్తాను. అందరికీ మర్యాద ఇచ్చే మాట్లాడతాను" అని అన్నారు.



Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District -500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State. Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613